

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 165
Vol : 18
Issue : 165

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 27 ఆగస్టు 2026
Warangal, Thursday 27 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts









# మురళి ఎంట్రీ..

- భట్టితో కీలక మంతనాలు
- కొండా సురేఖ వివాదం వేళ కొత్త చర్చ
- భేటీ అనంతరం మురళి కీలక వ్యాఖ్యలు
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం భట్టితో రాయబారం
- విక్రమార్కను వేర్వేరుగా కలిసిన కొండా, కోమటిరెడ్డి...
- భేటీల వెనుక మతలబేమిటో...!
- వేటు నుంచి తప్పించుకునేందుకే అని టాక్..

2లో



అరుణ వైపే అధిష్టానం మొగ్గు?

ఈటలకు ఈ'సారీ' షాక్ తప్పదా?

రాష్ట్రం నుంచి ఎవరికి దక్కేనో..

కేంద్రంలో తెలంగాణ లెక్కలు ఇలా...

అనేక సమీకరణాలతో కేంద్రం నిర్ణయాలు

# కేంద్ర కేబినేట్‌పై ఉత్కంఠ!

కొండపర్తి కిరణ్(ప్రధాన ప్రతినిధి) : కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఢిల్లీ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో త్వరలో మార్పులు జరగనున్నాయనే ప్రచారం నేపథ్యంలో తెలంగాణ నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశం ఆసక్తిని రేపుతోంది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అదే సమయంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు మరోసారి కేంద్ర మంత్రి పదవి దక్కకపోవచ్చన్న చర్చలు రాజకీయ వర్గాల్లో సాగుతున్నాయి.

**డీకే అరుణకు కలిసొస్తున్న అంశాలివే :** డీకే అరుణకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం దక్కే అవకాశాలపై అనేక కారణాలు చర్చకు వస్తున్నాయి. అనుభవజ్ఞురాలైన మహిళా నాయకురాలిగా ఆమెకు ఉన్న గుర్తింపు ఇందులో ప్రధానంగా కనిపిస్తోంది. కేంద్రంలో మహిళలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలనే బీజేపీ అధిష్టానం ఆలోచనకు ఇది అనుకూలంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదేవిధంగా దక్షిణ తెలంగాణలో (మిగతా 2లో...)

- తెలంగాణలో విస్తరిస్తున్న అయిల్‌పామ్ సాగు
- దీర్ఘకాలిక ఆదాయిన్ని అందించే వాణిజ్య పంట
- సాగుచేస్తున్న సుమారు 80వేల మంది రైతులు
- ఒక్కసారి నాటితే కొన్నేండ్ల పాటు దిగుబడి...
- వ్యవసాయ రంగంలో గేమ్‌ఛేంజర్ కానుందా?

# 10 లక్షల ఎకరాలే లక్ష్యం..!



పీపుల్స్‌డైరీ-అగ్రికల్చర్ బ్యూరో : వ్యవసాయంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన సాగు వైపు అడుగులు వేయాలనుకునే రైతులకు పామాయిల్ సాగు సిరులు కురిపిస్తోంది. తక్కువ శ్రమ, ఖర్చుతో స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ పసిడి పంటగామారింది. ప్రస్తుతం దేశంలో వంటనూనెల కొరత తీవ్రంగా ఉండటంతో, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సాగును భారీ సబ్సిడీలతో ప్రోత్సహిస్తున్నాయి. ఒక్కసారి నాటితే దాదాపు 35 నుంచి 40 ఏండ్లపాటు దిగుబడి రావడం, ప్రతి 15 రోజుల నుంచి నెల రోజుల వ్యవధిలో కోతలు రావడం, కొనుగోలు భరోసా, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, జిల్లాల (మిగతా 2లో)

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ముగ్గురు తెలంగాణ యువకుల దుర్మరణం..


పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఫ్లోరిడాలోని బ్రెవార్డ్ కౌంటీలో ఇంటర్‌స్టేట్-95 (ఐ-95)పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్లోరిడా హైవే పెట్రోల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం (ఆగస్టు 25) ఉదయం 10 గంటలకు పామ్ బే ప్రాంతంలోని 172వ మైలురాయి వద్ద ప్రమాదం జరిగింది. వేగంగా ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఢీకొన్న తీవ్రతకు వాహనం మంటల్లో చిక్కుకున్నట్లు ట్రూపర్లు వెల్లడించారు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే (మిగతా 2లో...)

# ఆరుగురిని మింగిన అతివేగం

- 20 మందికి తీవ్ర గాయాలు
- కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..
- కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు..
- హైదరాబాద్-విజయవాడ హైవేపై ఘటన



పీపుల్స్‌డైరీ-కోదాడ : హైదరాబాద్-విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. (మిగతా 2లో...)



# వేగంగా పెరుగుతున్న స్వైన్‌ఫ్లూ కేసులు

- ఐఎంఏ సీరియస్ వార్నింగ్...
- ఆరోగ్య సూచనలు జారీ
- ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో విస్తరణ

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : వర్షాకాలంలో దేశంలో హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ) కేసులు వేగంగా పెరుగుతుండటం కలకలం రేపుతోంది. దీనిపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్ర స్థాయిలో స్పందిస్తూ ప్రజలకు అత్యవసర ఆరోగ్య సూచనలను జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలోనే ఇప్పటికే 1,770కి పైగా కేసులు నమోదు కాగా.. మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోనూ ఈ ఫ్లూ వేగంగా (మిగతా 2లో...)

# వరంగల్‌లో అక్రమణలకు అక్రమ అనుమతులు

- బల్దియా టౌన్ ప్లానింగ్‌లో అవకతవకలు
- అండర్ రైల్వే గేటు ప్రాంతంలో రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు
- నోటీసులు అందించామంటున్న బల్దియా అధికారులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటంతో అక్రమ కట్టడాలు?
- లక్షల రూపాయలు దండుకున్నారంటూ ఆరోపణలు
- రోడ్లు ఆక్రమించి నిర్మించినా చోద్యం చూస్తున్న అధికారులు

2లో

# 10 లక్షల ఎకరాలే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

వారీగా ప్రాసెసింగ్ పరిశ్రమలు అందుబాటులో ఉండటంతో పామాయిల్ సాగు వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్‌గా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి.

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం కింద దేశంలో ఆయిల్‌పామ్ విస్తరణలో తెలంగాణ ముందంజలో ఉంది. 2021-26 మధ్య దేశవ్యాప్తంగా 2.73 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు విస్తరించగా.. అందులో 98,112 హెక్టార్లు తెలంగాణలోనే ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 79,448 మంది రైతులు సుమారు 1.16 లక్షల హెక్టార్లలో పామాయిల్ సాగు చేస్తున్నారు. దేశంలోని మొత్తం ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ వాటా 36 శాతంగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం టన్ను పామాయిల్ గెలల ధర రూ.23,852 వరకు ఉండటంతో రైతుల్లో ఆశావహ పరిస్థితి నెలకొంది. రానున్న రోజుల్లో ఇది రూ.25 వేలకు చేరుతుందని రైతులు అంచనా వేస్తున్నారు. తక్కువ నీటితో సాగు చేయగలగడం, ప్రకృతి వైపరీత్యాలను కొంతమేర తట్టుకోవడం, చీడపీడలు, కోతుల బెడద తక్కువగా ఉండటం ఈ పంటకు అదనపు ప్రయోజనాలుగా రైతులు చెబుతున్నారు.

వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును 10 లక్షల ఎకరాలకు విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీపై నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ ద్వారా రైతులను ప్రోత్సహిస్తోంది. ఎకరానికి 57 మొక్కలు నాటాల్సి ఉండగా.. ఉద్యానశాఖ సబ్సిడీపై మొక్కలను అందిస్తోంది. మొక్కలు నాటిన మూడున్నర నుంచి నాలుగేళ్లలో దిగుబడి ప్రారంభమవుతుంది. అప్పటివరకు ఎకరానికి ఏటా రూ.51 వేల వరకు రాయితీ అందుతుంది. పామాయిల్ గుత్తులను సేకరించేందుకు జిల్లాల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తుండటంతో మార్కెటింగ్ సమస్య కూడా తగ్గుతోంది. ముఖ్యంగా ఐదు ఎకరాలకు పైగా భూమి, నీటి వసతి ఉన్న రైతులకు ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా మారుతోంది.

దేశంలో సాగు పెరుగుతున్నప్పటికీ వంట నూనెల అవసరాల్లో భారీగా దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. గత ఏడాది సుమారు 200 లక్షల టన్నుల వంట నూనెలను దిగుమతి చేసుకోగా.. అందులో పామాయిల్ వాటా దాదాపు 59 శాతంగా ఉంది. ఈ పంట వల్ల రైతులకు అధిక ఆదాయం వస్తుందని.. దాదాపు ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం పొందవచ్చునని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

# కేంద్ర మంత్రి పదవులపై ఉత్కంఠ...

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీకి మరింత బలమైన రాజకీయ పునాది ఏర్పాటు చేయాలన్న వ్యూహంలోనూ డీకే అరుణకు కేంద్ర పదవి ఉపయోగపడుతుందని అధిష్టానం అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పాలమూరు ప్రాంతంలో ఆమెకు ఉన్న రాజకీయ పరిచయాలు, స్థానికంగా ఉన్న బలం పార్టీ విస్తరణకు దోహదపడతాయని భావిస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా డీకే అరుణకు అదనపు బలంగా మారుతోంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న ఆమెకు పార్టీ అధిష్టానంతో ఉన్న అనుబంధం, జాతీయ స్థాయిలో రాజకీయ అనుభవం వంటి అంశాలను కూడా కేంద్ర నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఈటెలకు మళ్లీ నిరాశేనా?

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కూడా కేంద్ర మంత్రివర్గంలో చోటు కోసం ఆశలు పెట్టుకున్న సీనియర్ నేతగా ఉన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే రాష్ట్రం నుంచి ఇప్పటికే బీసీ వర్గానికి చెందిన బండి సంజయ్ కుమార్ కేంద్ర సహాయ మంత్రిగా కొనసాగుతున్నారు. ఈ అంశం ఈటెల అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్ రెడ్డి ఇప్పటికే కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్నారు. దీంతో తెలంగాణకు మూడో కేంద్ర మంత్రి పదవి కేటాయించే సందర్భంలో ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం అధిష్టానానికి కీలకంగా మారనుంది.

ఈ నేపథ్యంలో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు దక్షిణ తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచన ఉంటే డీకే అరుణకు అవకాశం దక్కవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈటెల రాజేందర్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించినప్పటికీ, ప్రస్తుత కేబినెట్ సమీకరణాలు మాత్రం ఆయనకు అనుకూలంగా లేవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ, స్థానిక సంస్థల రాజకీయాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో కేంద్ర నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు ఎవరికి అవకాశం లభిస్తుంది? డీకే అరుణకు పదవి దక్కుతుందా? ఈటెల రాజేందర్ ఆశలు మరోసారి భగ్నమవుతాయా? అన్నది తుది నిర్ణయం వెలువడే వరకు ఉత్కంఠగా మారింది.

# కొండా మురళి ఎంట్రీ..



- భట్టి విక్రమార్కతో కీలక మంతనాలు
- కొండా సురేఖ వివాదం వేళ కొత్త చర్చ
- భేటీ అనంతరం మురళి కీలక వ్యాఖ్యలు
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం భట్టితో రాయభారం
- విక్రమార్కను వేర్వేరుగా కలిసిన కొండా, కోమటిరెడ్డి...
- భేటీల వెనుక మతలబేమిటో...!
- వేటు నుంచి తప్పించుకునేందుకే అని టాక్..

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కొండా సుస్మిత వ్యాఖ్యలు, మంత్రి కొండా సురేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్నవేళ మరో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కాంగ్రెస్ నేత, కొండా సురేఖ భర్త కొండా మురళి.. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సమావేశం కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే ఈ భేటీకి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా హాజరు కావడం రాజకీయ వర్గాల్లో మరింత చర్చకు దారి తీసింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొనడంతో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి సంబంధించిన వ్యవహారంపై ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ.. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు నివేదిక సమర్పించిన నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశం కావడం ఆసక్తిని రేపుతోంది.

అయితే ఈ భేటీ తర్వాత బయటికి వచ్చిన కొండా మురళి మీడియాతో మాట్లాడారు. తన కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొండా సుస్మితకు తన అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని.. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదని పేర్కొన్నారు. తమ బిడ్డ చేసిన వ్యాఖ్యలతో తమకేం సంబంధం అని వ్యాఖ్యానించారు. క్రమశిక్షణ కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. ఇక.. తమకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీపై గౌరవం, పూర్తి విశ్వాసం ఉందని కొండా మురళి తెలిపారు. తాము 100 శాతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్కను ఒక బిల్లు విషయమై కలిశానని.. ఈ సమావేశంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వ్యవహారంపై చర్చించలేదని తేల్చి చెప్పారు.

మరోవైపు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా భట్టి విక్రమార్కతో సమావేశం కావడం ఇప్పుడు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన భేటీకి కారణాలపై కాంగ్రెస్ వర్గాల్లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ సమావేశంలో ఏ అంశాలపై చర్చ జరిగిందనే దానిపై అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడికాలేదు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడికి చేరిన నేపథ్యంలోతదుపరి చర్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ పరిణామాల మధ్య కీలక నేతల వరుస భేటీలు తెలంగాణ కాంగ్రెస్‌లో మరింత ఉత్కంఠను పెంచుతున్నాయి.

# వరంగల్‌లో అక్రమణలకు అక్రమ అనుమతులు

- బల్దియా టౌన్ ప్లానింగ్‌లో అవకతవకలు
- అండర్ రైల్వే గేటు ప్రాంతంలో రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు
- అనుమతులు కేటాయించారంటూ యజమానులు
- నోటీసులు అందించామంటున్న బల్దియా అధికారులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటంతో అక్రమ కట్టడాలు?
- లక్షల రూపాయలు దండుకున్నారంటూ ఆరోపణలు
- రోడ్లు ఆక్రమించి నిర్మించినా చోద్యం చూస్తున్న అధికారులు

పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్ : వరంగల్ నగరంలో అక్రమ కట్టడాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రోత్సహిస్తున్నట్టు కానవస్తుంది. అండర్ రైల్వే గేటు ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు లేకుండా నిర్మిస్తున్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం ప్రధాన రహదారి నుండి మొదలు తాళ్ళపద్మవతి, రంగసాయిపేట, కరీమాబాద్, ఎస్సార్ఆర్ తోట పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు వాణిజ్య భవనాలు పూర్తి కావస్తున్నప్పటికీ వాటిపై దృష్టి ధరించకుండా కేవలం భవన యజమానులు అందించే పారితోషాలకు అలవాటు పడి ఇష్టారీతిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్టు తెల్సింది. ప్రధాన రోడ్డు పై 4 అంతస్తులతో నిర్మాణంలో ఉన్న భవనం రోడ్డు ఆక్రమించి కడుతున్నారని బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు అందినప్పటికీ నోటీసులు అందించి నిమ్మకున్నారు. అయినప్పటికీ నిర్మాణం చేపడుతున్నారు అంటే ఆంతర్యమేమిటని ఫిర్యాదు దారులు ప్రశ్నిస్తున్నారు. ఇక బిల్డర్లు నిర్మించే గృహాలకు అనుమతులు లేకుండా నిర్మించి అమాయకులకు విక్రయిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లు గృహ యజమానుల వ్యవహారం పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారులు వేడుకుంటున్నారు.

**రోడ్డు ఆక్రమించి వాణిజ్య భవనం**

**అధికారులతో బిల్డర్ కుమ్మక్కు**

**వివరాలు : వచ్చే సంచికలో**

# దమ్మపేట నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ

- కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ఉచిత శిక్షణతో పాటు వసతి
- ఈ నెల 30లోగా దరఖాస్తులు సమర్పించాలి

దమ్మపేట, ఆగస్టు 26 పీపుల్స్ డైరీ : దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించనున్నట్లు దమ్మపేట సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ కుమార్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచనల మేరకు త్వరలో వెలువడనున్న పోలీస్ నియామకాల్లో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.

**ఈ నెల 30 వరకు దరఖాస్తుల స్వీకరణ**

ఈ అవకాశాన్ని పొందదలచిన అభ్యర్థులు దరఖాస్తు పత్రాన్ని పూర్తి చేసి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు.

**సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష**

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 6వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించి, పోలీస్ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ కుమార్ కోరారు.

# 14 ఏళ్ల బాలిక అదృశ్యం..

## దమ్మపేట పోలీసుల కేసు నమోదు



దమ్మపేట, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) : దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన బెల్లం రవి తన కుమార్తె బెల్లం అఖిల (14) ఈ నెల 23వ తేదీ నుంచి కనిపించకుండా పోయిందని దమ్మపేట పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినప్పటికీ బాలిక ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. బాలికకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ఆరుగురిని మింగిన అతివేగం

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు.

విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వేగంగా పెరుగుతున్న స్వైన్‌ఫ్లూ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

విస్తరిస్తోంది. అయితే, ఇది సాధారణ సీజనల్ వైరస్ ప్రభావమేనని, వైరస్‌లో ఎలాంటి కొత్త మార్పులు లేవని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తత మాత్రం చాలా కీలకమని ఐఎంఏ తేల్చిచెప్పింది. వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడినప్పుడు చాలామంది మెడికల్ షాపులకు వెళ్లి సొంతంగా యాంటీబయోటిక్స్ కొనుగోలు చేసి వాడుతుంటారు. దీనిపై ఐఎంఏ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హెచ్1ఎన్1 అనేది వైరస్ వల్ల వచ్చే వ్యాధి అని, దానిపై యాంటీబయోటిక్స్ పనిచేయవని స్పష్టం చేసింది. అజిత్రోమైసిన్, అమోక్సిసిలిన్ వంటి యాంటీబయోటిక్స్ లేదా నోటికొచ్చిన యాంటీవైరల్ మందులు వాడితే శరీరంలోని మంచి బ్యాక్టీరియా నశించి 'యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్' అనే ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించింది. డాక్టర్లు సిఫార్సు చేస్తే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత వైద్యం జోలికి వెళ్లవద్దని స్పష్టం చేసింది.

**వ్యాధి లక్షణాలు ఇవే..**

స్వైన్ ఫ్లూ బారిన పడినవారిలో ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం, వణుకు, పొడిదగ్గు, గొంతునొప్పి, విపరీతమైన కండరాల నొప్పులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా పిల్లల్లో అయితే వాంతులు, విరేచనాలు కూడా కావచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెల్లో నొప్పి, పెదవులు లేదా వేళ్లు నీలంగా మారడం, ఉమ్ముతో రక్తం పడటం, తీవ్రమైన మగత లేదా మూర్ఛ రావడం వంటి తీవ్ర లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే ఆస్పత్రి అత్యవసర విభాగానికి తరలించాలని ఐఎంఏ సూచించింది.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. మృతుల గుర్తింపు వివరాలు తొలుత వెల్లడించలేదు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

అయితే మృతుల్లో ఒకరిని నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నారాయణపూర్ (నాడాపూర్)కు చెందిన రాహుల్ ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హరిబాబు, నాగమణి దంపతుల కుమారుడైన రాహుల్ ఉన్నత చదువుల కోసం కేవలం మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లినట్లు సమాచారం. అమెరికాలో చదువుకుంటూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాహుల్ ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

ప్రమాదంలో మృతి చెందిన మరో ఇద్దరు యువకులు కూడా తెలంగాణకు చెందిన వారిగా సమాచారం. అయితే వారి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. రాహుల్ మృతితో నారాయణపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, మృతదేహాల తరలింపు తదితర అంశాలపై అధికారులు, కుటుంబ సభ్యులు సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు.

# విధుల్లో నిర్లక్ష్యానికి తావులేదు..

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



**దమ్మపేట, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో పాల్వంచ ఉపవిభాగ పోలీసు అధికారి బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లో విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణపై ఆయన సమగ్రంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు పట్టిక, పోలీసు కిట్ సామాగ్రి, స్టేషన్ ఆవరణ, నేరాలకు సంబంధించిన వాహనాలు, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా నేర సమాచార సాంకేతిక వ్యవస్థ, సైబర్ నేరాల నియంత్రణకు సంబంధించిన పనితీరును సమీక్షించారు.

ఆన్‌లైన్ పనుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో ఉండకూడదని, అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

గంజాయి వినియోగానికి బానిసైన వారిని గుర్తించి, వారిని వ్యసన విముక్తి కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీలో అశ్వారావుపేట వృత్తాధికారి, దమ్మపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





పీపుల్స్ డైరీ

వరంగల్

గురువారం, 27 ఆగస్టు 2026

సంపుటి : 18, సంచిక : 165



# ప్రజా ప్రభుత్వం జానపద, సాంస్కృతిక కళాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది

- రేగొండలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,




**రేగొండ ఆగస్టు 26 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జానపద కళలు పల్లెల్లోని సమస్యలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ఆనందాన్ని, చైతన్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జానపద, సాంస్కృతిక కళాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. నిరుపేద జానపద కళాకారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కళాకారులకు ముందుగా అందేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళాకారుల పట్ల ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. కళాకారులకు అవసరమైన రాయితీలు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో జానపద కళాకారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు, మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు వేదికలను పట్టించుకోని ప్రభుత్వం..నిర్వహణకు మంజూరుకాని నిధులు

## రైతు వేదికల్లో వసతులు కరువు

**రేగొండ ఆగస్టు 26 పీపుల్స్ డైరీ..** రైతు వేదికలు రైతులతో కళకళలాడుతూ ఉండేవి. వ్యవసాయ శాఖ ఏఈవోలు ప్రతి రోజులు రైతు వేదికలకు వచ్చి అక్కడ రైతులతో సమావేశం ఏర్పాటు చేసుకునే వారు. కానీ నేడు ఆ కళ లేకుండాపోయి రైతు వేదికల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వాటి నిర్వహణ కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదు. దీంతో విస్తరణ అధికారులు(ఏఈవో)లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస వసతులు సైతం సరిగ్గా లేకపోవడంతో రైతు వేదికలకు వచ్చే రైతులు అసౌకర్యానికి గురవుతున్నారు. భూపాలపల్లి జిల్లాలోని రేగొండ,సుల్తాన్పూర్, చిన్నకొడపాక, దమ్మన్న పేట,కాకర్ల పల్లి,తోపాటు గ్రామాల్లో రైతు వేదిక క్లస్టర్లు ఉన్నాయి.

## ఉన్నత లక్ష్యాలతో..

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలతో రైతు వేదికలను నిర్మించింది. రైతులకు సలహాలు, సూచనలు, శిక్షణ తరగతులు, నూతన వంగడాలు,రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ రైతు వేదికలను నిర్మించింది. ప్రతి 5వేల మంది రైతులకు రెండు నుంచి నాలుగు గ్రామాలను కలిపి ఒక క్లస్టర్గా ఏర్పాటు చేసింది. అంతటా ఒకే నమూనాగా నిర్మించడం కోసం రూ.22లక్షల వ్యయంతో అంచనాలు రూపొందించింది. ఇందులో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.12లక్షలు, ప్రభుత్వం రూ.10లక్షలు మంజూరు చేసి నిర్మించారు. అప్పట్లో రైతు వేదికల నిర్మాణం పట్ల రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యేవారు.






## మౌళిక వసతులు కరువు

చాలా రైతు వేదికల్లో మంచినీటి సౌకర్యంలేదు. వేదికలు శుభ్రంగా ఉంచడానికి స్వీపర్లను సైతం నియమించలేదు. తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సరాఫరా, మరుగుదొడ్ల నిర్వహణకు నిధులు అవసరమవుతాయి.కానీ ప్రభుత్వం మారిన తరువాత ఒక్క రూపాయి కూడా రైతు వేదికలకు కేటాయించలేదు. దీంతో వాటి నిర్వహణ ఏఈవోలకు తలనొప్పిగా మారింది. రైతులకు అవగాహనతో పాటు వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు ఏర్పాటు చేసే సమయంలో అయ్యే ఖర్చులు సైతం సొంతంగా భరించుకోవాల్సి వస్తోంది. తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు కూడా రావడానికి ఆసక్తి చూపడం లేదు.

## నాటి కళ తప్పింది..

మొదట్లో రైతు వేదికలో సమావేశాలు అంటే ఎంతో ఉత్సాహంగా ఉండేదని కానరావు పేట గ్రామానికి చెందిన రైతు అన్నారు. చాలా మంది రైతులు వచ్చి పంటల గురించి మాట్లాడుకునేటోళ్లం. అధికారులు కూడా ఉదయం పూట వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చేవారు. వ్యవసాయ పనులు పూర్తికాగానే వేదికలకు వచ్చి మాట్లాడుకునే వాళ్లం. ఎవరు ఏ పంట వేశారు. ఏదైనా పంటకు చీడపీడలు వస్తే ఏ మందులు వాడుతున్నామనేది ఒకరినొకరు అడిగి తెలుసుకునే వాళ్లం. ఇప్పుడు రైతు వేదికలకు ఒక్కరు కూడా రావడం లేదు. అధికారులు కూడా అందుబాటులో ఉండటంలేదు.

## మరుగు దొడ్లు లేక ఇబ్బంది..

మొదట్లో రైతు వేదికలో మీటింగ్ ఉందంటే ఉత్సాహం ఉండేదని ప్రతి రోజు వ్యసాయ పనులకు, ఊరికే పరిమితమైన మాకు గ్రామంతో పాటు చుట్టు పక్కల రైతులను కలుసుకునే మంచి వేదిక. ఆ రోజులు ఇప్పుడు కనిపించడం లేదు. మీటింగ్లు ఉన్నా, శాస్త్రవేత్తలు, ఉన్నత అధికారులు వచ్చిన రైతుల వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. ఎందుకంటే తాగునీరు ఉండదు, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన రైతు వేదికలో మరుగు దొడ్ల కట్టడం మధ్యలోనే నిలిపివేశారు. కాంట్రాక్టర్ ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడం లేదని కానరావు పేట గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం వేదికను శుభ్రం చేసేవారు లేక దుమ్ము, ధూళితో నిండిపోతున్నాయి. రైతు వేదికలకు పూర్వ వైభవం తేవాలి. రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలన్నారు.

# భీమదేవరపల్లి మండలంలో నూతన గ్రామ కమిటీల ఎన్నిక



**భీమదేవరపల్లి ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ ) :** సెప్టెంబర్ 9న వరంగల్లో జరగబోయే మండల కమిటీల జాతీయ మహాసభను ఘనంగా విజయవంతం చేయడం కోసం,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నూతన యువ ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ కో-ఇంచార్జ్ వేల్పుల ప్రశాంత్ లు ముఖ్య అతిథులుగా హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

**ఎన్నుకోబడిన నూతన గ్రామ కమిటీల వివరాలు:**

రాంనగర్ గ్రామ కమిటీ:అధ్యక్షులు: కనకం రమేష్ ఉపాధ్యక్షులు: శ్రీధర్ ప్రధాన కార్యదర్శి: కనకం రాజు ముస్తాపూర్ గ్రామ కమిటీ: అధ్యక్షులు: కనకం వినయ్ ఉపాధ్యక్షులు: మిడిదొడ్డి సృజన్ ప్రధాన కార్యదర్శి: మాదుగుల కరుణాకర్ చంటయపల్లి గ్రామ కమిటీ: అధ్యక్షులు: లింగాల అఖిల్ ఉపాధ్యక్షులు: హర్షవర్ధన్ ప్రధాన కార్యదర్శి: లింగాల అజయ్ రత్నగిరి గ్రామ కమిటీ: అధ్యక్షులు: పార్నందుల కుమారస్వామి ఉపాధ్యక్షులు: చిట్టెంపెల్లి స్వామి ప్రధాన కార్యదర్శి: పార్నందుల ఆనంద్ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పార్నందుల సురేష్, తాళ్లపల్లి ఆశీర్వాదం, మాదుగుల ప్రభుదాస్, సిక సురేష్, నాగిళ్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరపాలి

- కాళేశ్వరం లింక్--2 కెనాల్ పరిధిలో రాత్రివేళ మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరపాలి
- చొప్పదండి ఈ ఈ కి పిర్యాదు...

**కరీంనగర్ , ఆగస్టు 26, పీపుల్స్ డైరీ :** రామడుగు మండల పరిధిలోని కాళేశ్వరం లింక్--2 గ్రావిటీ కెనాల్ డివిజన్ నెంబర్ 8 పరిధిలో రాత్రివేళల్లో మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ కొప్పుల వెంకటేష్ చొప్పదండి లోని నవోదయ స్కూల్ లో ఉన్న ఈ ఈ కి కార్యాలయంలో పిర్యాదు చేశారు రామడుగు బ్రిడ్జి నుంచి లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్కు వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా సుమారు మూడు ప్రాంతాల్లో రాత్రివేళల్లో మట్టి తవ్వి తరలిస్తున్నట్లు తాము స్వయంగా వెళ్లి పరిశీలించమని ఆయన ఈ ఈ కి తెలిపారు. మట్టిని అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లయితే ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని, అలాగే కెనాల్ నిర్మాణ భద్రత మరియు భవిష్యత్ నిర్వహణపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మట్టి తవ్వకం, తరలింపునకు సంబంధిత అనుమతులు ఉన్నాయా? ఈ పనులు ఎవరి ఆధ్వర్యంలో జరుగు తున్నాయి..? ఎంత మొత్తంలో మట్టి తరలించారు? అనే అంశాలపై డి ఈ ని అడగగా ఆయన ఎలాంటి మట్టి తవ్వకాలకు మేము అనుమతి ఇవ్వలేదని డి ఈ తెలిపారు అని ఈ ఈ కి తెలియచేశారు అక్రమ మట్టి తరలింపు సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాత్రివేళల్లో జరుగుతున్న మట్టి తరలింపును అరికట్టేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఈ ఈ కి పిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేశ్ గంగాధర మండల అధ్యక్షుడు ముక్కెర గంగరాజు యాదవ్, కోడిమ్యాల మండల అధ్యక్షుడు ,దుబ్బాక అరుణ్ రాజ్, జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బూత్కురి మధు, తదితరులు పాల్గొన్నారు.....



# గూడూరులో ఇందిరమ్మ గృహప్రవేశాలు చేసిన వొడితల ప్రణవ్ బాబు



**కమలాపూర్ ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :**కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అద్భుత కార్యక్రమం అయినటువంటి ఇందిరమ్మ గృహ నిర్మాణం లో భాగంగా గూడూరు గ్రామంలో ఇద్దరి లబ్ధిదారుల ఇల్లా గృహప్రవేశాని కి వచ్చి లబ్ధిదారుల ఇళ్లకు రుబ్బెన కటింగ్ చేసి శాలువాతో సత్కరించి వాళ్ల మంచి చెడులు అడిగి తెలుసుకోవడం జరిగింది. నూతన గృహప్రవేశాలు చేసుకున్నటువంటి లబ్ధిదారులు పాకాల కరుణ బుచ్చిరెడ్డి, తాళ్లపల్లి మమత రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద మా సొంతింటి కల నెరవేరిందని కాంగ్రెస్ పార్టీకి ఎల్లకాలం రుణపడి ఉంటామని ఆనందోత్సాహంతో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్, భాష బోయిన రమేష్, పాక చంద్రమౌళి, నరిగే భద్రయ్య, గాలిబు శంకర్, కుమ్మరి శ్రీకాంత్, గాలిబ్ నవీన్, కుమ్మరి రవీందర్, నర్మెట శ్రీనివాస్, పాకరాజు, కొండపాక మానేష్, పత్తిపాక విష్ణు, అచ్చే సుధాకర్, పాక అనిల్, చిలుముల ఆనంద్, కుమ్మరి మల్లేష్, సన్నపు ఆనందం, కుమ్మరి అనిల్, మామిడి శెట్టు అనిల్, పాక తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**రేగొండ, ఆగస్టు 26 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో దమ్మన్నపేట,దుంపుల్లపల్లి, రేగొండ గ్రామాల రైతు వేదికలలో ఒ మడత పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# జ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడమే స్వేరోస్ లక్ష్యం..దుస్స కుమార్



**సైదాపూర్ ఆగస్టు 26 ( పీపుల్స్ డైరీ ) :** బుధవారం రోజున గొల్లగూడెం గ్రామం లో ఈనెల 30వ తారీకు గంగాధర లో జరగబోయే ఉదయం ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5ఎవ రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ ఇండియా 10 గంటలకు స్వేరో జ్ఞాన సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు హాజరు అవుతారని పిలుపునిచ్చారు స్వేరోస్ నెట్వర్క్ ద్వారా అక్షరం ఆరోగ్యం ఆర్థికమే లక్ష్యంగా మేధావులు పాల్గొనే సమ్మేళనం లో పాల్గొని జ్ఞాన వంతులుగా మరియు ఆరోగ్య వంతులుగా ఎలా అవ్వాలి, ఆరోగ్య వంతులుగా ఎలా ఉండాలి అని తెలుసుకోవడం జ్ఞాన వంతుల సభ లో పాల్గొని సభ విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాబు,, దినేష్ , మహేష్ వీరస్వామి తిరుపతి ,అఖిల్, సంజీవ్ సిద్ధు, ఆకాష్, రాజేష్, విల్సన్, వేణు, కార్తిక్ విష్ణు,రాజేందర్, అనిల్ పాల్గొన్నారు...


# నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్

## ఎపూర్ గ్రామంలో మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్



**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 26(పీపుల్స్ డైరీ):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఎపూర్ గ్రామంలో ఓ దివ్యాంగ యువతి ప్రమాదవశాత్తు చేతిబావిలో పడిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ దిలీప్ ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బావిలోకి దిగారు. బావిలో లోతుగా ఉన్న యువతిని ఎంతో ధైర్యసాహసాలతో చేరుకుని, తాళ్ల సహాయంతో ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. సకాలంలో స్పందించి చాకచక్యంగా వ్యవహరించడంతో ఓ నిండు ప్రాణాన్ని కాపాడగలిగారు. కానిస్టేబుల్ దిలీప్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, మానవత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుకు వచ్చిన దిలీప్ను పలువురు ప్రశంసించారు.పోలీసు అంటే కేవలం విధులు నిర్వర్తించడమే కాదు.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే నిజమైన మానవత్వం" అని గ్రామస్థులు కొనియాడారు.

# మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం



**కూకట్పల్లి:**ఈరోజు సర్దార్ పటేల్ నగర్, నిజాంపేట్ క్రాస్ రోడ్లో సిగ్నస్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ పాల్గొని ఆసుపత్రి మేనేజ్మెంట్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందుబాటు ధరల్లో అందరికీ మెరుగైన వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాకినేని వినోద్, శ్రీనివాస్ బాబు, సత్యనారాయణ, గాదె శివ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
గురువారం, 27 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 165


## ఆర్థిక సాయం

**సర్పంచ్ ఉప్పల సోమన్న కుటుంబానికి మండల బీఆర్ఎస్ సర్పంచుల బృందం ఆర్థిక సాయం**



**మరిపెడ , ఆగస్టు 26(పీపుల్స్ డైరీ) :** మరిపెడ మండలం వెంకంపహాడ్ గ్రామ సర్పంచ్ ఉప్పల సోమన్న యాదవ్ (32) ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మండల బీఆర్ఎస్ సర్పంచుల బృందం పరామర్శించి అండగా నిలిచింది. సోమన్న మృతి పట్ల సర్పంచులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు సోమన్న కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, తమ వంతు బాధ్యతగా 51,000/ రూపాయల ఆర్థిక సహాయాన్నిలి అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సర్పంచులు..బాల్య తండ సర్పంచ్ కాలు నాయక్ , ఎల్లంపేట సర్పంచ్ గండి రాధమ్మ పరమేశ్వర్ , గుండెపుడి సర్పంచ్ లకావత్ రవి కుమార్ , బీచ్ రాజ్ పల్లి సర్పంచ్ జర్పుల పద్మ బద్రు నాయక్ , బావోజి గూడెం సర్పంచ్ భుక్య శంకర్ , గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి , స్టేజి తండ సర్పంచ్ బానోత్ అమ్మి భీమా నాయక్ , తండా ధర్మారం సర్పంచ్ గుగులోత్ బాబు నాయక్ , సోమ్ల తండ సర్పంచ్ భూక్య బూయి రాజేందర్ , ఎల్లారిగూడెం సర్పంచ్ బానోత్ శాంతి మల్సూర్ నాయక్ , కోట్య తండా సర్పంచ్ తేజావత్ బాలాజీ నాయక్ , వీరారం సర్పంచ్ గుండె రాములు , ఉల్లెపల్లి సర్పంచ్ నవిలె కళమ్మ వెంకన్న , భూక్య తండా సర్పంచ్ బోడ మంగణి శంకర్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఈవెంట్స్ షాప్ ప్రారంభించిన సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల



**జమ్మికుంట అగస్ట్ 26పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణంలో అంబాల వంశీ, గంగారపూ వేణు సారథ్యంలో ఎస్ ఎస్ ఈవెంట్స్ ' డి. జె సౌండ్స్ , డెకరేషన్ , టెంట్ హౌజ్ ను బుధ వారం మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లీ మోగిలయ్య,జర్నలిస్ట్ అంబాల శ్రీరామ్, వార్డు సభ్యులు గంగారపు సాయి రామ్, బోనగాని సురేష్, మాజీ ఉప సర్పంచ్, పోషిణి సత్యం, పోషాలు, గంగారపు ఐలయ్య, అప్పాలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా అంబాల కళ్యాణ్



**వీణవంక ఆగస్టు 27( పీపుల్స్ డైరీ) :** ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అంబాల మధునయ్య, మోరే అరుణ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా అంబాల కళ్యాణ్ ను (రెడ్డిపల్లి) ప్రధాన కార్యదర్శులుగా రుద్రారం క్రిష్ణ, మునిగాల శంకర్, ఉపాధ్యక్షులుగా వూట్ల అశోక్, దాసారపు సమ్మయ్య, కొయ్యడ రాకేష్, కార్యదర్శిలుగా నంది పాట రమేష్, ఈదునూరి పవన్,ను ఎన్నుకున్నారు. అలాగే ఎంఎస్ పి నూతన అధ్యక్షులుగా బెజ్జంకి అశోక్, ప్రధాన కార్యదర్శిగా కాశపాక లూకా, సిద్ధాంకి రాజేందర్ ఉపాధ్యక్షులుగా గాజుల సదయ్య లను ఎన్నుకున్నారు. వీరికి నియామక పత్రాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు, జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి తిరుపతి, దాసారపు శ్రీనివాస్, కండె మహేందర్, కొలుగూరి రమేష్,గాజుల సదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోల మద్ది సతీష్ కుటుంబానికి స్నేహితుల అండ

**గన్నేరువరం:** మండలం లోని చొక్కా రావు పల్లి గ్రామానికి చెందిన కులమద్ది సతీష్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు తోటి స్నేహితులు 60 మంది మిత్రులు కలిసి ఎవరికీ తోచినంత వారు సహాయం చేసి డబ్బులు వసూలు చేసి 50,000 రూపాయలు జమ చేసి చేశారు డబ్బులు నగదు రూపంలో కాకుండా సతీష్ కూతురు పేరిట సుకన్య సమృద్ధి రాతలు పిక్స్ డిపాజిట్ చేశారు స్నేహానికి నిలువెత్తు నిదర్శనం అని నిరూపించుకున్నారు

# ప్రజా సమస్యలు పక్కనపెట్టి.. రాజకీయ విమర్శలేనా?

- **ఆరోపణలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టాలి:**
- **బీఎస్పీ మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు**




**భీమదేవరపల్లి ఆగస్టు 26 : (పీపుల్స్ డైరీ ) :** ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదని బీఎస్పీ మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు అన్నారు. కొత్తకొండ మండల ఏర్పాటు సాధ్యమా? అయితే ఎప్పటిలోగా? అనే విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి, 24 గంటల పాటు వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న పథకాలే తప్ప భీమదేవరపల్లి మండల ప్రజలకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదని విమర్శించారు. బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఏమిటో ప్రజలకు వివరించాలని రాజు ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలకు పరిమితం కాకుండా అభివృద్ధిని ఆచరణలో చూపించాలని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామని చెబుతున్న అధికార పార్టీ నాయకులు.. ప్రభుత్వ వైద్య వ్యవస్థను ఎందుకు ఆధునికీకరించడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యా హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకపోతే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడంలో అర్థం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని బుసుమల్ల రాజు డిమాండ్ చేశారు.

# పుల్ల కరుణాకర్‌కు ఐపీఎస్ హోదా కల్పించడంపై హర్షం

- **కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**హుజూరాబాద్ ఆగస్టు 26,( పీపుల్స్ డైరీ) :** ఇంటెలిజెన్స్ ఎస్పీ పుల్ల కరుణాకర్‌కు ఐపీఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేయడంపై తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన పుల్ల కరుణాకర్ గతంలో వాణిజ్య పన్నుల శాఖలో గ్రూప్-2 ద్వారా ఏసీటీఓగా విధులు నిర్వహించారని తెలిపారు. అనంతరం గ్రూప్-1 సాధించి డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరి, తన ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగి నేడు ఐపీఎస్ హోదాను సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల కరుణాకర్ 2009లో గ్రూప్-1 ద్వారా డీఎస్పీగా ఎంపికై పోలీస్ శాఖలో సేవలు ప్రారంభించారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో తొలి పోస్టింగ్‌లో విధులు నిర్వహించిన ఆయన, అనంతరం హనుమకొండలో డీసీపీగా, పెద్దపల్లి జిల్లాలో డీసీపీగా సేవలందించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. నాన్‌కేడర్ ఎస్పీలకు ఐపీఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పుల్ల కరుణాకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. పుల్ల కరుణాకర్ సతీమణి ఎస్. రజిని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారని, ఆయన సోదరి హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఎదగడం గర్వకారణమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,



ఇంటెలిజెన్స్ ఎస్పీ పుల్ల కరుణాకర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి ఐపీఎస్ హోదా సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వేరోస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న గంగాధరలో జ్ఞాన సమ్మేళనం

- **కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూరాబాద్ స్వేరో నెట్‌వర్క్ పిలుపు**

**హుజూరాబాద్ ఆగస్టు 26, ( పీపుల్స్ డైరీ) :** ఈ నెల 30వ తేదీన గంగాధర మండల కేంద్రంలో స్వేరోస్ అధినాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జ్ఞాన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హుజూరాబాద్ స్వేరో నెట్‌వర్క్ పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హుజూరా బాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద స్వేరోస్ నాయకురాలు ఆకినపల్లి శిరీష ఆధ్వర్యంలో జ్ఞాన సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా స్వేరో సంస్థ ముందుకు సాగుతోందన్నారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే మూడు అంశాల సాధన కోసం స్వేరోస్ చేస్తున్న కృషిని అభినందించారు. బహుజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు, యువత అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని జ్ఞానాన్ని ఆర్జించి, ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా బలపడినప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే అవకాశం ఉంటుందని



పేర్కొన్నారు. ఈ మూడు లక్ష్యాల సాధన కోసం స్వేరోస్ అధినాయకత్వం ఆధ్వర్యంలో ఈ నెల 30న గంగాధర మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జ్ఞాన సమ్మేళనానికి బహుజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు మేధావులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘం హుజూరాబాద్ మహిళా ప్రధాన కార్యదర్శి దేవసాని ప్రియదర్శిని, గొర్రె చిరంజీవి, మేకల రవీందర్, గడప రాజు రామ్ రాజేశ్వర్, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, కొలిపాక సమ్మయ్య, ఉపాధ్యక్షులు మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, జూపాక నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

- **శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**




**జమ్మికుంట అగస్ట్ 26పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ముందుగా అసోసియేషన్ నూతన అధ్యక్యక్షులు జూపాక శ్రీనివాస చారి మరియు వారి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలకు తెలుపుతూ మన వెల్ఫేర్ అసోసియేషన్ చాలా పెద్దది ఎందుకంటే నాకు తెలిసి ఎక్కడ కూడా ఇంత స్ట్రెంత్ ఉండదు మీ అందరికీ నేనూ కూడా జమికుంట పట్టణంలో నివసిస్తున్నటువంటి ఒక పౌరుడిగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కానీ మన వెల్ఫేర్ అసోసియేషన్ పరంగా ఏది ఉన్నా కానీ పెన్షన్లు కానీ ఇళ్లు కానీ రోడ్లు కానీ నా వంతుగా ఏ రకంగానైనా మీ అందరికీ తోడ్పడుతానని తెలుపుతూ మీకు సంబంధించిన ఏ పనులు ఉన్న నాకు ఉన్నటువంటి పూర్తి శక్తి నాకున్న పరిధిలో మీ అందరికీ ప్రతి విషయంలో కూడా తోడ్పడతానని తెలియజేస్తూ,నన్ను ఆహ్వానించిన మీ అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు ఈ శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్యక్షులు జూపాక శ్రీనివాస చారి,రాజు చారి,సంపత్ చారి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు భూమి పూజ

- **రాయికల్ లో జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు భూమి పూజ**

**సైదాపూర్ ఆగస్టు 26 ( పీపుల్స్ డైరీ ) :** మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమి పూజల రాయికల్ గ్రామ సర్పంచ్ చాడ అఖిల మొదటగా కొబ్బరికాయ కొట్టరు, తరువాత వార్డు మెంబర్లు, మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ చైర్మన్ చాడ ప్రకాష్, డాక్టర్ గడప నాగయ్య అఖిలభారత అధ్యక్షులు జాతీయ సామాజిక న్యాయ ఫోరం, తెలంగాణ రాష్ట్ర కో - కన్వీనర్ గడప రాజు స్వేరో, గురాల శ్రీనివాస్ రెడ్డి, ఈగ లక్ష్మీనారాయణ, బత్తిని రాజయ్య, కోలకాని మైసయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాయికల్ వారి సౌజన్యంతో ముందుకు సాగిన ఈ కార్యక్రమం లో జి శ్రీనివాస్, కే బాలరాజు, జి లచ్చయ్య,బి రవీందర్, యం రాజయ్య, ఎస్ అశోక్, బి ప్రవీన్, బి అనిల్, జి లక్ష్మణ్, రావుల రాజిరెడ్డి, కొమురయ్య, గ్రామ పెద్దలు, జి దేవయ్య, జి దుర్గయ్య, జె బాబు, జె స్వామి,యువకులు, మహిళలు, కొబ్బరికాయలు కొట్టారు, ఈ ఒక్క భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన రాయికల్ గ్రామ వాసులు, కులాలకు, మతాలకు, పార్టీలకు, అతీతంగా పాల్గొన్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు మహాత్మా జ్యోతిరావు పూలే జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు 2026 గ్రహీత గడప రాజు గ్రామస్తులు స్వేరో తదితరులు పాల్గొన్నారు



# అర్.ఎస్.బి ఫ్యాక్టరీ ఔట్లెట్ మెగా సేల్ ను ప్రారంభించిన యాంకర్ రష్మీ

**హైదరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, ఆ చరిత్రను పునరావృతంచే చేసే దిశగా అమీర్‌పేట్‌లో అదే తరహా ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌కు ఆర్.ఎస్.బి వస్త్ర వ్యాపార సంస్థ ఆగస్టు 26వ తేదీ నాడు అమీర్‌పేట్ కమ్మ సంఘంలో శ్రీకారం చుట్టారు. అమీర్‌పేట్, శ్రీనగర్ కాలనీ, బేగంపేట్, ఎస్.ఆర్ నగర్, మధురానగర్, మోతీనగర్, పరిసర ప్రాంతాల షాపింగ్ ప్రియులు ఈ 12 రోజుల ఆగస్టు 26 నుంచి సెప్టెంబరు 6 వరకు ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఎంతో ప్రయోజనకరంగా ఉండగలదని నిర్వాహకులు పత్రికా ముఖంగా తెలియజేశారు. ప్రముఖ టీవీ హోస్ట్ రష్మి గౌతం ఆగస్టు 26వ తేదీ ఉదయం 10.30 గం.లకు ఈ మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. శ్రావణమాసం సందర్భంగా కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబిస్తూ, సంప్రదాయ శైలి మొదలుకుని, అధునాతన శైలి ఉట్టిపడే వైవిధ్యభరితమైన ఉత్పత్తులు ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయి. అటు నాణ్యత, ఇటు పొదుపు రెండూ మేళవించిన ఈ మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఆర్.ఎస్.బి. ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చగలదని సందర్శకులు, షాపింగ్ ప్రియులు భావిస్తున్నారు.




**ఇక్కడి ఉత్పత్తుల వైవిధ్యాన్ని గమనించండి**

లేడీస్ వేర్: విస్తృత శ్రేణికి చెందిన సంప్రదాయ పట్టుచీరెలు, ఎత్నిక్ డ్రెస్ మెటీరియల్స్, ట్రెండీ డైలీ అవుట్-ఫిట్స్, పార్టీ వేర్, డైలీ వేర్ అవుట్-ఫిట్స్ మెన్స్ వేర్: ఉన్నత నాణ్యతకు చెందిన ఫార్మల్ వేర్, కాజువల్ షర్ట్స్, మన్నిక కలిగిన ట్రౌజర్స్, విలాసవంతమైన ట్రెడిషనల్ ఎత్నిక్ కలెక్షన్స్, అన్ని సందర్భాలకూ సరిపోయే వైవిధ్యభరితమైన అవుట్-ఫిట్స్ కిడ్స్ వేర్: అబ్బాయిలకు, అమ్మాయిలకు క్యూట్‌గా ఉండే కలర్స్‌తో సౌఖ్యప్రదమైన, మన్నిక కలిగిన అన్నిరకాల వయసుల వారికీ అచ్చంగా సరిపోయే దుస్తులు.హోమ్ ఫర్నిషింగ్స్: ప్రీమియం బెడ్‌షీట్స్, హుందాతో కూడిన విండో కర్టెన్స్, మృదువైన బాత్ టవల్స్, లివింగ్స్పేస్‌కి అందాన్ని చేకూర్చే అనేక ఉత్పత్తులు. ఆర్.ఎస్.బి యాజమాన్యం ఈ సందర్భంగా అమీర్‌పేట్ పరిసర ప్రాంతాలలోని వస్త్ర ప్రియులు ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు అమీర్‌పేట్ కమ్మ సంఘంలోని ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్ ఎగ్జిబిషన్ సేల్స్ కు విచ్చేసి, హోల్‌సేల్ ధరలకు నేరుగా ఫ్యాక్టరీ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవలసిందిగా, ఆర్థికపరమైన లబ్ధిని పొందాల్సిందిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తోంది.

# శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగలు జరుపుకోవాలి: ఎస్పీ

- **మతసామరస్యానికి ప్రతీక**
- **నారాయణపేట: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.....**

**నారాయణపేట, ఆగస్టు 26 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం మిలాద్-ఉన్-నబి పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ ఘనంగా, శాంతియుత వాతావరణంలో జరిగింది. ర్యాలీ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మెయిన్ చౌక్ వద్ద పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మిలాద్-ఉన్-నబి పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ, ఐక్యత, స్నేహభావంతో జీవించాలని సూచించారు. నారాయణపేట జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ సజావుగా జరిగేలా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. ముఖ్య కూడళ్లు, ర్యాలీ మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ . రియాజ్ ఉల్ హక్, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్, సీఐలు శివశంకర్, రవి బాబు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శిరీష, కృష్ణ చైతన్య, పోలీసు సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా విజయవంతం చెద్దాం

- **చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ...**
- **ఇంటింటి ప్రచారం వీధి వీధి పర్యటనలు అఖిలపక్ష నేతల పిలుపు.....**

**ఆగస్టు 26 :** చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సొసైటీలలో జరుగుతున్న అక్రమ లావాదేవీలను అరికట్టాలని , ఇంతవరకు జరిగిన 51 కోట్ల అక్రమ లావాదేవులపై వెంటనే విచారణ చేపట్టాలని కోరుతు సెప్టెంబర్ 9న నారాయణపేట జిల్లా కలెక్టర్ ముందు మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ అఖిల పక్షం నేతలు కార్మిక సంఘాల నేతలు బుధవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం 16 వార్డు మడి ఏరియాలో చేనేత కార్మికుల ఇంటి ఇంటి ప్రచారం చేశారు. అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీలలో సభ్యత్వం కల్పించాలి.సభ్యత్వం కోసం ధరఖాస్తు పెట్టుకున్నప్పటికి ఇవ్వడం లేదని కార్మికులు తమ దృష్టికి తీసుకొని వచ్చారని తెలిపారు.నేతన్న చేయూత బీమా 5 లక్షల రూపాయలు మరణించిన కార్మికుడి కుటుంబానికి పూర్తిస్థాయిలో అందడం లేదని , కొంతమందికి అర్హత ఉన్నప్పటికిని వారికి అందివ్వడంలో సొసైటీ పెద్దలు విఫలమయ్యారని విమర్శించారు.సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు జౌళి శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ముడి సరుకుల ధరలు పెరగడం, నేసిన చీరల గిట్టుబాటు ధర రాకపోవడం పవర్ లూమ్స్ యంత్రాలు రావడం తదితర కారణాలతో చేనేత వృత్తి కొనసాగించలేని పరిస్థితి మారిందని ఆందోళన వ్యక్తం చేశారు నేతన్న అప్పులపాలవుతూ వలస బాట పడుతున్నారని ,ఆకలితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు నోచుకుంటూ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు.నేతన్న పొదుపు పథకంలో జియో ట్యాగింగ్లో సొసైటీ పెద్దలు అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచి నారాయణ ,ఎస్ సి ఉపకులాల రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య,జిల్లా అద్యక్షులు సల్ల వెంకటేష్, బి ఎస్ పి నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు దాసరి అశోక్ , మదర్ తెరిసా సొసైటీ అధ్యక్షులు యూసుఫ్ తాజ్ ,చేనేత కార్మిక సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుల్జారామ్, సిపిఎం పట్టణ నాయకులు నరహరి ,చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు యాబన్న చౌదరి,వద్ది నారాయణ తగడఘర్ ప్రకాష్ రావు ,తగడఘర్ పుండలిక్ రావు , శ్రీకాంత్,చిన్న జట్రం సిరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి - ఆర్.అరుణ్ కుమార్



**మిర్యాలగూడ :** యువత రాజకీయాల్లోకి రావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కృషయ్య తనయుడు అరుణ్ కుమార్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి, రాజ్యసభ సభ్యులు మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ ఆర్ కృష్ణన్న అడుగుజాడల్లో గత 20 సంవత్సరాలుగా నడుస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ తండ్రి అకాల మరణం తెలుసుకొని బుధవారం దామరచర్లలోని వారి స్వగృహానికి చేరుకొని ఆర్.అరుణ్ కుమార్ పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలందరూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ రాష్ట్రం, ఈ దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి సుమారు 80 సంవత్సరాలు పూర్తయినప్పటికిని, బీసీలలో ఇంకా అనేక కులాల వారు అసెంబ్లీలో అడుగు పెట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. అదేవిధంగా ఆర్ కృష్ణయ్య గత 47 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో నా బీసీ జాతి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి, నా బడుగు బలహీన వర్గాల ప్రజలు అసెంబ్లీలో అడుగు పెట్టాలని నా బీసీలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఈ దేశానికి ప్రధాన మంత్రులు కావాలని ఆలు పెరగని పోరాటం చేస్తున్నారని, ఆయన తన జీవితాన్నే బీసీ జాతి కోసం అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మహేష్ చారి, యాదవ సంఘం నాయకులు కానసాని సోమయ్య, నన్నే బోయిన రాజు, కుర్ర వెంకన్న, గడ్డం ముత్తయ్య, జవాజి శ్రీధర్, పగిడి సైదయ్య,కాకునూరి విజయ్, కిలారి రామకృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ గని, షేక్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమీషన్లపై ఉన్న ధ్యాస ప్రజల సంక్షేమంపై లేదు

**కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**

**సిద్దిపేట ఆగస్టు 26 :** పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు నమ్మి అధికారం అప్పగిస్తే, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయలు దండుకుని కేసీఆర్ కమీషన్ల రాబందుగా మారారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆరోపించారు. బుధవారం సిద్దిపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు కమీషన్లపై ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజల సంక్షేమంపై లేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో నీళ్ల విషయంలో ఆంధ్ర నాయకులతో కుమ్మక్కైన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు తమ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. రైతుల పక్షాన నిలబడి రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని అనేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో చేపడుతోందని, ప్రజాపాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్తే రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని అన్నారు. గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు విదేశీ పర్యటనలకు ఎందుకు వెళ్లారో బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. సిద్దిపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. శనివారం సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తామని, దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# బిజెపి కోహెడ మండల యువమోర్చా మండల కార్యవర్గం నియామకం




**కోహెడ ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** బిజెపి యువమోర్చా మండల ఉపాధ్యక్షులుగా కరివేద అఖిల్ రెడ్డి ఓసి ధర్మసాగర్ పల్లి.నాగవేల్లి వెంకటేష్ నాయి బ్రహ్మణ బిసి తంగాళ్లపల్లి.ఉమ్మరవేని రామస్వామి యాదవ్ బిసి రాంచంద్రపూర్.బైరం అరవింద్ ఎస్సి వరికొలు.బిజెపి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శులుగా గోగికారి సతీష్,కటికె బిసి కోహెడ.జాలిగం సంపత్ రజక బిసి తీగలకుంటపల్లి.బిజెపి యువమోర్చా మండల కార్యదర్శులు బండారి శ్రీనివాస్ మున్నూరుకాపు బిసి కూరెల్ల.గంప బాబు రజక బిసి బస్వాపూర్.తడకల అజయ్ రెడ్డి ఓసి తీగలకుంటపల్లి. ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఓసి శ్రీరాములపల్లి.బిజెపి యువమోర్చా మండల కోశాధికారి లింగంపల్లి వెంకటేష్ బిసి అరె క్షత్రియ మైసంపల్లి, బిజెపి యువమోర్చా మండల సోషల్ మీడియా కన్వీనర్ శతావేని హరీష్ యాదవ్ బిసి ఎర్ర కుంటపల్లి,బిజెపి యువమోర్చా కార్యవర్గ సభ్యులుబత్తుల నరేష్ బిసిమున్నూరుకాపు బత్తులవానిపల్లి,పున్నం శేఖర్ బిసి రజక నారాయణపూర్, సూదగోని దనిష్ బిసి గౌడ్ బస్వాపూర్,బిజెవైఎం కోహెడ మండల కమిటీ పై కార్యవర్గాన్ని కేంద్రమంత్రి బండి సంజయన్న ఆశీస్సులతో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం,బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ ఆదేశానుసారంగా కోహెడ మండల యువమోర్చా కమిటీని బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు నాగు అజయ్ పటేల్ ప్రకటించడం జరిగింది.ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయి.వివిధ బాధ్యతల్లో నియామకం అయినవారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ అందరికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నాము.

# మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్పల్లి:** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. అరవింద్ కిశోర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, ఐక్యతతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు మైనార్టీ నాయకులు దండుగుల యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,మాకినేని వినోద్ ,కిరణ్ గౌడ్, నల్లోల్ల రాజేందర్, శివ యాదవ్, విజయ్ కాంత్ రెడ్డి, రాకేష్ గౌడ్, అంజద్, ముస్తఫా అలీ, ఆదిల్ పఠాన్, మున్ను, దీపక్, సతీష్ పటేల్, అస్లాం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**ఆగస్టు 26 పాములపాడు :**పాములపాడు మండల కేంద్రమైన మద్దూరు గ్రామ పంచాయతీ నందు ఈరోజు నూతనంగా గంగమ్మ విగ్రహం ప్రతిష్ట చేశారు. అలాగే ఈ గ్రామ పంచాయతీ నందు మద్దూరు,కృష్ణానగర్, పెంచికలపల్లె గ్రామాలలో విగ్రహ ప్రతిష్టకు ముందు వీధి వీధి యందు గ్రామ గ్రామ పొలిమేర ల నందు,విగ్రహాల ఊరేగింపు సన్నాయి మేళాలతో వేదమంత్రాలు నడుమ ఘనంగా విగ్రహాల ఊరేగింపు చేశారు. అనంతరం ఈ గ్రామాలకు మజార అయినా మద్దూరు గ్రామంలో నీటి సంఘం చైర్మన్ మద్దూరు జి తిమ్మారెడ్డి దంపతులు మరియు మద్దూరు, కృష్ణానగర్,పెంచికలపల్లె గ్రామ ప్రజలు అందరూ కలిసి విగ్రహం ప్రతిష్టించడం అయినది. ఈ సందర్భంగా జి తిమ్మారెడ్డి మాట్లాడుతూ అందరి రైతులకు పాడి యందు, పంట యందు, నీటి ఎద్దడి లేకుండా గంగమ్మ తల్లి దీవెనలతో కరుణించి మన అందరిని సుఖ సంతోషాలతో దీవించాలని కోరుతున్నాను.

# వెంకటేశ్వర వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం



దోమ మండలం గుండాల గ్రామంలో భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునాన్ని నిర్మించారు. గ్రామానికి చెందిన రాధిక రెడ్డి ప్రకాష్ రెడ్డి దంపతులు. తను కాంట్రాక్టర్ గా పనిచేస్తూ మంచి ఉన్నత స్థాయికి ఎదిగిన తను పుట్టిన ఊరుకు ఊరుకు పెరిగిన గడ్డకు కొంత రుణపడి ఉండాలని తన వంతు సహాయం గా ఊరికి చెయ్యాలని తపనతో తను అనుకున్న కోరికలు నెరవేరడంతో ఆ గుండాల గ్రామంలో ఉన్నటువంటి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం పురాతనమైనది. ఆ దేవాలయాన్ని తాను పూర్తిస్థాయిలో పునర్ నిర్మాణం చేయాలని కోరిక కలిగింది. వెంటనే గుండాల గ్రామస్తులతో చర్చించి తను పునర్ నిర్మించి ధ్వజస్తంభాన్ని నిర్మించారు.గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ పెద్దలు నాయకులు యువకులు ఎంతో సంతోషంగా జాతరను జరుపుకున్నారు. దంపతులు రాధికా రెడ్డి ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసిన తర్వాత వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు తనకు సహకరించిన గ్రామస్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను పిల్లలకు ఇవ్వకండి.. నిపుణుల హెచ్చరిక

ఇటీవలి కాలంలో ఈ-బైక్‌లు, ఈ-స్కూటర్లు వంటి విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల వినియోగం విపరీతంగా పెరిగింది. యువత నుంచి డెలివరీ సిబ్బంది వరకు వీటిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వినియోగం పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా పిల్లలు ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడటం, మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఈ-బైక్‌ల వినియోగంపై కఠినమైన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. పిల్లలు ఈ-బైక్‌లు, ఈ-స్కూటర్లు, ఇతర విద్యుత్ వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో అధికారులు తల్లిదండ్రుల బాధ్యతపైనా దృష్టి సారిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ పిల్లలు ఈ వాహనాలు నడపడానికి అనుమతించే తల్లిదండ్రులపై చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడింది. అయితే అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన నిబంధనలు లేకపోవడంతో తల్లిదండ్రులు, పిల్లలు ఏ వాహనం చట్టబద్ధమైనది, ఏది ప్రమాదకరమైనది అనే విషయంలో గందరగోళానికి గురవుతున్నారు.



### కనీస వయస్సు ఉండాలా..

ఇటీవల ఓ టీనేజర్ చట్టవిరుద్ధమైన ఈ-వాహనంతో ప్రమాదానికి గురై మరణించడం ఈ అంశంపై మరోసారి చర్చకు దారితీసింది. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఈ-బైక్‌లను విక్రయిస్తున్న సంస్థలపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. నిబంధనలకు మించి వేగం లేదా శక్తి కలిగిన ఈ-బైక్‌లను విక్రయిస్తే ఒక్కో విక్రయానికి భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ-బైక్ నడిపేవారికి కనీస వయస్సుతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి నిబంధనలను తప్పనిసరి చేయాలని చూస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్నవారు అధిక వేగంతో ప్రయాణించే ఈ-బైక్‌లను నడపకుండా పరిమితులు విధిస్తున్నారు. వేగ పరిమితులు, హెల్మెట్ వినియోగం, వాహన సామర్థ్యానికి సంబంధించిన నిబంధనలు కూడా ప్రాంతాన్ని బట్టి మారుతున్నాయి. కొన్ని చోట్ల కొత్త నిబంధనలు తీసుకురాగా, మరికొన్ని ప్రాంతాల్లో ఇలాంటి చర్యలపై చర్చ జరుగుతోంది.

### గణనీయంగా పెరుగుతున్న ప్రమాదాలు..

ప్రమాదాలపై నిర్వహించిన పలు అధ్యయనాలు ఈ-బైక్‌లు, ఈ-స్కూటర్లు, ఇతర మోటరైజ్డ్ వాహనాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు వెల్లడించాయి. అయితే కేవలం ప్రమాదాల సంఖ్య పెరగడం కంటే గాయాల తీవ్రత, ముఖ్యంగా పిల్లల్లో తీవ్ర గాయాలు ఎక్కువగా నమోదవుతుండటం మరింత ఆందోళనకరమని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణ పెడల్ సైకిళ్లతో పోలిస్తే ఈ-బైక్‌ల ప్రమాదాల్లో గాయాల తీవ్రత ఎక్కువగా ఉంటోందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. చిన్న వయస్సు వారు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం కూడా ప్రమాద తీవ్రతను పెంచుతున్న అంశాల్లో ఒకటిగా గుర్తించారు.

### అధిక శక్తి, వేగం ఉంటే..

చాలా ప్రాంతాల్లో తక్కువ సామర్థ్యం కలిగిన ఈ-బైక్‌లను సాధారణ సైకిళ్ల మాదిరిగానే పరిగణిస్తారు. దీంతో కొన్ని సందర్భాల్లో లైసెన్స్, ఇన్సూరెన్స్ లేదా హెల్మెట్ తప్పనిసరి కావు. అయితే అధిక శక్తి, అధిక వేగం కలిగిన వాహనాల విషయంలో అనేక ప్రాంతాలు కనీస వయస్సు, హెల్మెట్ వినియోగం వంటి అదనపు నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు సమస్య అన్ని ఈ-బైక్‌లు కాదని సైక్లింగ్ రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. తక్కువ శక్తితో, పెడల్ సహాయంతో నడిచే ఈ-బైక్‌లకు బదులుగా భారీ బాడీ, బలమైన టైర్లు, పెద్ద మోటార్లు కలిగిన విద్యుత్ మోటార్‌సైకిళ్లను కొన్నిసార్లు ఈ-బైక్‌ల పేరుతో విక్రయిస్తున్నారని వారు చెబుతున్నారు. ఇటువంటి వాహనాలే ఎక్కువ ప్రమాదకరంగా మారుతున్నాయని పేర్కొంటున్నారు.


### ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలు..

ట్రాఫిక్ సిగ్నళ్లను ఉల్లంఘించడం, ఫుట్‌పాత్‌లపై ప్రయాణించడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి ప్రమాదకర చర్యలు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో చట్టవిరుద్ధమేనని సైక్లింగ్ సంఘాలు చెబుతున్నాయి. కొత్త నిబంధనలు తీసుకురావడం కంటే ప్రస్తుతం ఉన్న చట్టాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. బాధ్యతాయుతంగా ఈ-బైక్‌లు ఉపయోగించే పిల్లల రాకపోకలపై అతిగా ఆంక్షలు విధించడం సరికాదని అంటున్నారు. అయితే పిల్లల భద్రత కోసం వయస్సు పరిమితులు అవసరమని కొందరు తల్లిదండ్రులు, విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.

### తల్లిదండ్రులు, తయారీదారులపై బాధ్యత..

సమస్యను పరిష్కరించాలంటే తల్లిదండ్రుల బాధ్యతతోపాటు వాహనాల తయారీదారులు, విక్రయదారులపై కూడా బాధ్యత ఉండాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఈ-బైక్ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత ప్రయాణ పద్ధతులపై అవగాహన కల్పించడం కూడా ఎంతో అవసరమని చెబుతున్నారు. పిల్లలు ఈ-బైక్‌లను ఉపయోగించే ముందు తల్లిదండ్రులు వాహనం గురించి పూర్తిగా తెలుసుకోవాలని, పిల్లలతో కలిసి ప్రయాణించి భద్రతా నియమాలను వివరించాలని నిపుణులు సూచిస్తున్నారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనం వేగాన్ని నియంత్రించడం వంటి జాగ్రత్తలను చిన్న వయస్సు నుంచే అలవాటు చేయాలని చెబుతున్నారు. పిల్లలు సరదాగా ఈ-బైక్‌లు నడపడంతో పాటు తమకు, ఇతరులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చూసుకోవడం తల్లిదండ్రులు, పిల్లలు, తయారీదారులు, ప్రభుత్వాలు అందరి బాధ్యతగా మారింది.

## సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్.. భారీగా పెప్టైడ్స్ వినియోగం.. హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు..




పెప్టైడ్స్.. ప్రస్తుతం ఫిట్‌నెస్, వెల్‌నెస్ రంగాల్లో వేగంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. శరీరాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడం, కండరాల పెరుగుదల, బరువు తగ్గడం, చర్మం మెరుగుపడటం, నిద్ర, మానసిక చురుకుదనం, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడం వంటి అనేక ప్రయోజనాలు వీటివల్ల కలుగుతాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే ఆన్‌లైన్‌లో నియంత్రణ లేకుండా విక్రయించే కొన్ని సింథటిక్ పెప్టైడ్లపై తగినంత శాస్త్రీయ ఆధారాలు లేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెప్టైడ్లు అంటే అమైనో ఆమ్లాలతో ఏర్పడిన చిన్న గొలుసులు. ఇవి సహజంగానే మన శరీరంలో ఉంటాయి, కణజాలాల మరమ్మత్తు వంటి వివిధ జీవక్రియలను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రయోగశాలల్లో తయారు చేసే కొన్ని పెప్టైడ్లను ఇన్సులిన్, జీఎల్‌పీ-1 ఆధారిత బరువు తగ్గించే మందులు వంటి సాధారణ ఔషధాల్లో క్రియాశీల పదార్థాలుగా ఉపయోగిస్తారు. అయితే వైద్యపరంగా అనుమతి లేని సింథటిక్ పెప్టైడ్లు మాత్రం పూర్తిగా భిన్నమైన విషయం.

### వైద్యుల పర్యవేక్షణ లేకుండానే..

ఫిట్‌నెస్ ప్రపంచంలో కొందరు వ్యక్తులు వైద్యుల పర్యవేక్షణ లేకుండానే పెప్టైడ్లను ఇంజెక్షన్ల రూపంలో ఉపయోగిస్తున్నారు. జీహెచ్‌కే-సీయూ, రెటాట్రుటైడ్, సెలాంక్, బీపీసీ-157 వంటి పేర్లు ఆన్‌లైన్ ఫోరమ్‌లు, సోషల్ మీడియా, జిమ్ వర్గాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి చర్మ సౌందర్యం, ఆకలి నియంత్రణ, ఆందోళన తగ్గడం, కండరాలు లేదా కణజాలాల రికవరీ వంటి ప్రయోజనాలను అందిస్తాయని వినియోగదారులు చెబుతున్నప్పటికీ, వీటి ప్రభావాలపై మనుషుల్లో తగిన స్థాయిలో పరిశోధనలు జరగలేదని నిపుణులు చెబుతున్నారు. కొంతమంది వినియోగదారులు పెప్టైడ్లను తమ రోజువారీ ఫిట్‌నెస్ రొటీన్‌లో భాగంగా మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ చర్చా వేదికల్లో ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎంత తరచూ ఇంజెక్షన్ చేసుకోవాలి వంటి విషయాలపై కూడా పరస్పరం సలహాలు ఇచ్చుకుంటున్నారు. అయితే వైద్యపరంగా అనుమతి లేని ఉత్పత్తులకు అధికారిక వినియోగ మార్గదర్శకాలు లేకపోవడం వల్ల స్వయంగా వాటిని ఉపయోగించడం ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.


### బలమైన శాస్త్రీయ ఆధారాలు పరిమితమే..

పెప్టైడ్ల వల్ల కలిగే ప్రయోజనాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, వాటిని సమర్థించే బలమైన శాస్త్రీయ ఆధారాలు పరిమితంగానే ఉన్నాయి. కొన్ని పెప్టైడ్లను మనుషులపై సరైన స్థాయిలో పరీక్షించలేదని నిపుణులు చెబుతున్నారు. విస్తృత స్థాయి, యాదృచ్ఛిక నియంత్రిత క్లినికల్ ట్రయల్స్ ద్వారా వాటి ప్రయోజనాలు నిర్ధారణ కాలేదని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వైద్యపరమైన అనుమతి లేకుండా పెప్టైడ్లను ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. వివిధ దేశాల్లో పెప్టైడ్లు ఉపయోగించిన తర్వాత కొంతమంది ఆసుపత్రుల్లో చేరిన ఘటనలు కూడా నమోదయ్యాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జూన్‌లో రెటాట్రుటైడ్ అని లేబుల్ చేసిన ఉత్పత్తులతో సంబంధం ఉన్న తీవ్రమైన కాలేయ గాయాల కేసులు ఆరు నమోదైనట్లు ప్రభుత్వం వెల్లడించింది. పెప్టైడ్లను ఎంతమంది ఉపయోగిస్తున్నారో కచ్చితంగా అంచనా వేయడం కష్టంగా ఉన్నప్పటికీ, ఇటీవల వాటిపై పెరుగుతున్న ఆసక్తి, వినియోగం ఆందోళన కలిగించే స్థాయిలో ఉందని క్రీడా సామాజిక శాస్త్ర నిపుణులు పేర్కొంటున్నారు. సోషల్ మీడియా, ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, వెల్‌నెస్ పరిశ్రమలు శరీరాన్ని రసాయన పదార్థాల ద్వారా నిరంతరం ఆప్టిమైజ్ చేసుకోవచ్చనే భావనను ప్రోత్సహిస్తున్నాయని నిపుణులు విమర్శిస్తున్నారు.

### వ్యక్తిగత అనుభవాలు అనుసరణీయం కాదు..

ముఖ్యంగా ఆన్‌లైన్‌లో తమను తాము నిపుణులుగా చెప్పుకునే కొందరు వ్యక్తులు శరీరాకృతిని మెరుగుపరచుకోవడానికి పెప్టైడ్లను ఎలా ఉపయోగించాలో సలహాలు కూడా విక్రయిస్తున్నారు. అయితే స్వయంగా ప్రయోగాలు చేయడం ద్వారా వచ్చిన అనుభవాలను శాస్త్రీయ ఆధారాలుగా పరిగణించడం సరికాదని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. పెప్టైడ్ల విషయంలో పరిశోధనలకు తగినంత సమయం ఇవ్వకుండా సోషల్ మీడియాలో కనిపించే సానుకూల అనుభవాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ప్రమాదకరమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా వైద్యపరంగా అనుమతి లేని పెప్టైడ్లను శరీరాకృతి లేదా ఫిట్‌నెస్ కోసం స్వయంగా ఇంజెక్షన్ చేసుకోవడం వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రభావాలపై ఇంకా స్పష్టమైన సమాచారం అందుబాటులో లేదని వారు చెబుతున్నారు.

## డీఎన్ఏ మడతల్లోనూ గుండె జబ్బుల రహస్యం



మన శరీరంలోని ప్రతి కణానికి అవసరమైన జన్యు సూచనలను డీఎన్ఏ అందిస్తుంది. జన్యువుల్లో మార్పులే వ్యాధులకు ప్రధాన కారణమని ఇప్పటివరకు భావించినప్పటికీ, డీఎన్ఏ కణంలో ఎలా మడతపడి, త్రీడీ ఆకృతిలో ఎలా అమరిక అయి ఉంటుందన్న అంశం కూడా కీలకమని తాజా పరిశోధన వెల్లడించింది. ముఖ్యంగా పుట్టుకతో వచ్చే గుండె లోపాలపై ఇది కొత్త అవగాహనను అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 100 మంది శిశువుల్లో సుమారు ఒకరికి పుట్టుకతో వచ్చే గుండె లోపం కనిపిస్తోంది. గుండె అభివృద్ధిలో కీలకమైన టీబీఎక్స్5 జన్యువులో మార్పులు కూడా ఇందుకు కారణమవుతాయి. ఈ జన్యువు రెండు ప్రతుల్లో ఒకటి మాత్రమే పనిచేసినప్పుడు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎందుకు వస్తాయన్న ప్రశ్నకు తాజా అధ్యయనం సమాధానం సూచిస్తోంది.

### స్టెమ్ కణాలను గుండె కండర కణాలుగా మార్చి..

పరిశోధకులు మానవ స్టెమ్ కణాలను గుండె కండర కణాలుగా మార్చి, టీబీఎక్స్5 రెండు ప్రతులు ఉన్న కణాలతోపాటు ఒకటి లేదా రెండూ లేని కణాలను పరిశీలించారు. అత్యాధునిక త్రీడీ మ్యాపింగ్, కంప్యూటర్ నమూనాల ద్వారా డీఎన్ఏ నిర్మాణాన్ని విశ్లేషించారు. టీబీఎక్స్5 లోపంతో డీఎన్ఏలోని పెద్ద విభాగాలు, ప్రత్యేక ప్రాంతాలు, క్రోమాటిన్ లూప్‌లు సహా మొత్తం నిర్మాణం గణనీయంగా మారినట్లు గుర్తించారు. టీబీఎక్స్5, కోహెసిన్ మాలిక్యులర్ మోటార్‌ను డీఎన్ఏలోని సరైన ప్రాంతాలకు చేర్చడంలో సహాయపడుతుంది. దీంతో జన్యువులు, వాటిని నియంత్రించే ప్రాంతాలు దగ్గరై అవసరమైన జన్యు సూచనలు సరైన సమయంలో పనిచేస్తాయి. టీబీఎక్స్5 స్థాయి సగానికి తగ్గినా ఈ లూప్‌ల నిర్మాణం దెబ్బతిని గుండె అభివృద్ధికి అవసరమైన జన్యువుల పనితీరుపై ప్రభావం పడుతున్నట్లు అధ్యయనం సూచించింది.

### డీఎన్ఏ మడతలను సరిచేస్తే..

అదే జన్యు లోపానికి గుండెలోని వివిధ కణాలు భిన్నంగా స్పందించడం, వ్యక్తుల మధ్య గుండె లోపాల తీవ్రత ఎందుకు మారుతుందో వివరించడంలోనూ ఈ పరిశోధన ఉపయోగపడనుంది. భవిష్యత్తులో ఇతర పుట్టుకతో వచ్చే వ్యాధుల్లోనూ డీఎన్ఏ త్రీడీ నిర్మాణం పాత్రను పరిశీలించనున్నారు. డీఎన్ఏ మడతలను సరిచేయడం ద్వారా కొన్ని జన్యుపరమైన లోపాలను నివారించగలమా అన్నది తదుపరి పరిశోధనల్లో కీలక ప్రశ్నగా మారనుంది.



## అధ్యక్షులుగా లింగేశ్వర్ గుప్త ఘనవిజయం

**మట్టెవాడ, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ హనుమకొండ జిల్లా యూనియన్ ఎన్నికలలో అధ్యక్షులుగా కొమురవెల్లి లింగేశ్వర్ గుప్తా 54 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన సందర్భంగా బుధవారం నూతన అధ్యక్షుడు కె.లింగేశ్వర్ తో పాటు యూనియన్ సభ్యులకు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దత్త రాజ్ గౌడ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ జిల్లా యూనియన్ అధ్యక్షులుగా కె.లింగేశ్వర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా టి.సత్యనారాయణ, కోశాధికారిగా టి.సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె.ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా పి.గౌతమి, పబ్లిసిటీ సెక్రెటరీగా ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.రమేష్ బాబు, ఉమెన్ జి.స్వర్ణలత ఎన్నికయ్యారు.

## కాంచీపురం సిబిఆర్ సిల్క్స్ ప్రారంభం....



**మట్టెవాడ, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** కాంచీపురం సిబిఆర్ సిల్క్స్ వారి నూతన షోరూం వరంగల్ స్టేషన్ రోడ్డు చౌరస్తాలో బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి కోసం కొత్త కొత్త డిజైన్లతో, అద్భుతమైన కలెక్షన్‌తో, అద్భుతమైన ఆఫర్లతో కాంచీపురం సిబిఆర్ సిల్క్స్ వరంగల్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని నిర్వాహకులు పి.భాస్కర్ వెల్లడించారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా రూ.5 వేలకు 5 చీరలు, రూ.వెయ్యికి 3 చీరలు అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాక బ్రైడల్ కలెక్షన్‌పై 30% డిస్కౌంట్, ప్రతి రూ.15,000 షాపింగ్‌పై 5 గ్రాముల వెండి నాణెం, రూ.1500 షాపింగ్‌పై హ్యాండ్‌బ్యాగ్ ఉచితంగా అందచేస్తున్నామని ఆయన తెలిపారు. కాంచీపురం సీబీఆర్ సిల్క్స్ ఇప్పుడు మరింత గొప్పగా మీకు స్వాగతం పలుకుతోందని వరంగల్ ప్రజలు ఆదరించాలని నిర్వాహకులు భాస్కర్ కోరారు. బిజెపి రాష్ట్ర నాయకుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నూతన షోరూం సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

## ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలి!

### డీఐఈఓ శ్రీధర్ సుమన్



**మట్టెవాడ, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** స్థానిక ఖిలావరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలల నవీకరణ, ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం నవీకరించిన ప్రయోగ శాలలను వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కళాశాల ప్రయోగశాలల నవీకరణకు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో నిరుపయోగంగా ఉన్న గదులను ఉపయోగంలోకి తీసుకొని రావడం హర్షణీయమని అన్నారు. ఈ సంవత్సరం ప్రథమ సంవత్స రం విద్యార్థులకు ప్రయోగ పరీక్షలున్నందున ప్రయోగశాలల ఉపయోగం చాలా ఉందని, విద్యార్థులు ప్రయోగా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక అడ్వకేట్, విద్యాభిలాషులు జీవన్ గౌడ్ విద్యాభిమానంతో సొంత ఖర్చులతో ఈ నవీకరణకు తోడ్పడడం హర్షణీయమని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యార్థుల శ్రేయస్సుకై పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, షూ తదితద సౌకర్యాలు అందచేస్తుందని, త్వరలో కళాశాలలో మౌళిక సదుపాయాలు పెంచడానికి మరిన్ని నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంకుమార్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆదివాసీ మార్చ్' పోస్టర్ ఆవిష్కరణ

### కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 26(పీపుల్స్ డైరీ) :** ఆదివాసీ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేంద్రాలలో నిర్వహించే బారి "ఆదివాసి మార్చ్" కార్యక్రమాలను విజయవంతం చేయాలని కరపత్రం పోస్టర్ ను సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం మేడారంలో సంఘం బాధ్యులు బుధవారం ఆవిష్కరించారు. సెప్టెంబర్ 7న ఏటూరు నాగారం, సెప్టెంబర్ 16న ఉట్నూర్, సెప్టెంబర్ 21న భద్రాచలం, సెప్టెంబర్ 28న మన్ననూరులలో అధివాసి మార్చ్ ల నిర్వహణ చేయనున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు, రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మన్, ఏ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ లు తెలిపారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో ఆదివాసీల మనుగడ దినదిన గండంగా మారిందని ఎన్ని ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించి సమస్యలను విన్నవించినా, రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తుందని అన్నారు. అందుకే పోరాటాలు ఉధృతం చేయటం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు.

## ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ కౌన్సిలర్‌గా బండి భీమేష్ ఎన్నిక



**ఏన్కూరు, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షుడు బండి భీమేష్ ను జిల్లా కమిటీ కౌన్సిలర్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. కోదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఏఐవైఎఫ్ 25వ మహాసభ లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న బండి భీమేష్ ను జిల్లా కమిటీ కౌన్సిలర్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండి భీమేష్ ను గ్రామ ప్రజలు, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో మరింత బాధ్యతతో పనిచేస్తూ యువత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# బాలాజీ నగర్‌లో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు




**గోవిందరావుపేట, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి బాలాజీ నగర్ గ్రామంలో బుధవారం బంజారాల ఆరాధ్య దైవమైనతీజ్ పండగను ఉద్దేశించిఉద్దేశించి కుల పెద్దమనిషి భూక్య స్వామి నాయక్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తీజ్ పండగ అనేది 8వ రోజు గ్రామ పెద్ద మనుషులు, స్త్రీలు, కన్యలు పాల్గొంటారు. బంజారా తీజ్ పండుగగిరిజన సంస్కృతికి ప్రకృతి ఆరాధనకు ప్రతికగా నిర్వహించే అత్యంత పవిత్రమైన తొమ్మిది రోజుల వేడుకల్లో భాగంగా తీజ్ అంటే గోధుమ మొలకలు అని అర్థం అని అన్నారు. ఈ పండగలో పెళ్ళికాని యువతులు స్నానాలా ఆచరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పుట్ట మట్టిలో గోధుమలను విత్తి తొమ్మిది రోజులపాటు రోజూ పూజిస్తారని తెలిపారు. ఈ పండగను ప్రతి సంవత్సరం వర్షాకాలంలో శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో జరుపు కోవడం జరుగుతుందని తెలిపారు, తండాలలో పెళ్లి కానీ యువతులే ప్రధానంగా ఈ తీజ్ బాధ్యతలను ఉపవాసాలు ఉంటూ ఆటపాటలతో సందడి చేస్తార న్నారు. తొమ్మిదో రోజున మొలకెత్తిన బుట్టలను తండా పెద్దలకు ఆశీర్వాదం గా ఇచ్చి ఆ తర్వాత భక్తి భావంతో నీటిలో నిమజ్జనం చేస్తారని అన్నారు, కుల పెద్దలు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సందడితో నిమజ్జనం చేస్తారని వివరించారుఈ కార్యక్రమంలో భూక్యా సారయ్య, లాకావత్ నరసింహ నాయక్, ధరావత్ గాంగు, పాద్య రాజు, భూక్య కేవ, మాలోత్ గాంధీ,అజ్మీరా సమ్మయ్య, అజ్మీరా భీక్కు,అజ్మీర లక్ష్మణ్, భూక్యా జగన్, భూక్యా దేవ్, చంద్రకాంత్, ఫకీరా,లాలు, లావుడియా గణేష్ లాల్,అజ్మీర సారయ్య, భూక్య స్వామి,అజ్మీర ప్రేమ్ సింగ్, దాసు, అరుణ, కవిత, దివ్య, అంక,వసంత,ఉష, జ్యోతి, రాజేశ్వరి, పూర్ణ, తదితరులుపాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**నర్సంపేట, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ సిద్దన రమేష్ సొసైటీ చైర్మన్‌లు భూక్య గోపాల్ నాయక్ మొగిలి వెంకట్‌రెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పర పెల్లి లింగగిరి తిమ్మారాహేన్ పహాడ్ పాపయ్య పేట గ్రామాల్లో బుధవారం రోజు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మంద సోమయ్య జయరాజ్ ఉప్పరి కొమురయ్యల ఆధ్వర్యంలో చేపట్టారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ సిద్దన రమేష్ సొసైటీ చైర్మన్ లు భూక్య గోపాల్ నాయక్ మొగిలి వెంకట్ రెడ్డి లు హాజరై కార్డులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల ప్రక్రియ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులను అందిస్తే నేటి ప్రజా పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులను అందించారని పేద ప్రజలు సన్నబియ్యం తీసుకొని ఆత్మ గౌరవంగా ఉండాలనే లక్ష్యంతో రేషన్ కార్డులను అందించారని వారు అన్నారు..స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. అర్హత ఉన్నవారు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లింగగిరి సర్పంచ్ మెడ బోయిన రజిత కుమార్ తిమ్మారహేన్ పహాడ్ సర్పంచ్ దరవత్ రమేష్ ఆర్ఐ లు రషీద్ మమత సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్,ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మండల నాయకులు మల్లారెడ్డి నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ కొర్ర మోహన్ నాయక్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కూమార్ మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్ వార్డు సభ్యులు రవికిరణ్ బిక్షపతి దొనకొండ కరుణాకర్ రెడ్డి,దొమ్మటి కార్తీక్ పెరుమాండ్ల సుధన్ రెడ్డి ఎల్లా గౌడ్ జి పి వో అశోక్ డీలర్ కొత్వాల్ మమత రాజు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మహబూబాబాద్ పట్టణంలో అహ్లే సున్నత్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మతగురువు మౌలానా సయ్యద్ రిజ్వి అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం మానవాళికి సత్యం, న్యాయం, శాంతి, సోదరభావం, కరుణ వంటి విలువలను బోధించిందని అన్నారు. 40 ఏళ్ల వయసులో హిరా గుహలో ఉన్న సమయంలో జిబ్రాయిల్ ఫరిష్తా ద్వారా తొలి దైవ సందేశం అందింది. అల్లాహ్ ఒక్కడే అని, విగ్రహారాధనను విడిచిపెట్టి సత్యం, న్యాయం, మంచితనంతో జీవించాలని ప్రజలకు బోధించినట్లు తెలిపారు. ముస్లింల దృష్టిలో మహమ్మద్ ప్రవక్త ఒక గొప్ప ప్రవక్తగానే కాకుండా, న్యాయం, శాంతి, మానవత్వం, సోదరభావం కోసం మార్గనిర్దేశం చేసిన గొప్ప నాయకుడిగా నిలిచారని మత గురువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, అన్వర్, మహ్మద్ ఫరిద్, అసద్ అలీ ఖాన్, ఖలిద్, ఖలీల్, అసిఫ్ అలీ, వహేద్, ఖజా పాషా, ఇస్మాయిల్, మహేబూబ్ పాషా, హరూన్, అమీర్, జాకిర్, నయీం, జమిల్, యాకుబ్, అల్తాఫ్, మతీన్, యూసఫ్, ఇమ్రాన్, రియాజ్, జమీరుద్దీన్, మేస్త్రి పాషా, సమీర్, గయాజ్, నవాజ్, సోనూ, అనిస్, ముబీన్, ఇర్ఫాన్, రిజ్వాన్ తదితరులతో పాటు ముస్లిం మతగురువులు, మతపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప క్షేత్రంలో ఓనం పండుగ

**గోవిందరావుపేట, ఆగస్టు 26 (పీ పుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని శ్రీ హరిహర అయ్యప్ప స్వామి క్షేత్రంలో ఓనం పండుగ నిర్వహిం చారు. స్వామివారిని గ్రామంలో శో భయాత్ర నిర్వహించి అ నంతరం దేవాలయం వద్ద కోనేరులో చక్ర స్నానం నిర్వహించితరువాత అభిషేక కార్యక్రమంతో పాటు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు ఆధ్వర్యంలో ధూపాటి సమ్మక్క, అంతయ్యల కుటుంబం సభ్యులు కార్యక్రమానిర్వహించారు, కార్యక్రమంలో ఆలయచైర్మన్ డాక్టర్ పోలవరం కరం చంద్ గాంధీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గట్టి శోభన్, ప్రధాన కార్యదర్శి ముంగూరి నాని, కోశాధికారి కొలసాని శ్రీనివాస్ రావు, మాచినేని రాధాకృష్ణ స్వరూపనేని సాయి భార్గవ్, నర్రా శివప్రసాద్, గుడిమెట్ సాంబ శివరావు, జెట్టి రాజు, చిటికెల శివ, రాజు, పాపులు, రవి సదానందం, కందుల కటయ్య, గోవిందరావుపేట మండలం భక్తజనం పాల్గొన్నారు.

## పంట సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : ఏఏఓ



**గోవిందరావుపేట, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** వంట సర్వే పారదర్శకంగా నిర్వహిం చాలని గోవిందరావుపేట మండల వ్యవసాయ విస్తరణ అధికారి దాదా సింగ్ మంగళ వారం వాలంటీర్లకు క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చారు. రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు, అంతేకాకుండా పొలం విస్తీర్ణం సాగు, సర్వేనెంబర్, నమోదు చేసిన పంట రకం తదితర వివరాలపై పారదర్శక పాటించాలని దాదా సింగ్ సూచించారు

## పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలోని జాతీయ రహదారిపై పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు పట్టు కున్నారు. వారి నుంచి సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు టాటా ఏసి పికప్ ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల ను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైకి అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిసిఎస్ పోలీసులు హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి రూ. 70 లక్షల సాయం అందించాలి

### జిల్లా కార్యదర్శి, మారపల్లి మల్లేష్



**చిట్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్‌సిఐ బియ్యం గోదాం సమీపంలో విద్యుత్ తీగలు లాగే పని చేస్తుండగా మంగళవారం విద్యుత్ షాక్ తగిలి మహారాష్ట్ర కు చెందిన వలస కార్మికుడు మృతి చెందాడు. వలస కార్మికుడు మహారాష్ట్రకు చెందిన చంద్రపూర్ జిల్లా గొంది పిప్రీ మండలం నంద వర్ధన్ గ్రామానికి చెందిన తత్వేశ్వర్ వత్రోజి అనే కార్మికుడు మొగుళ్లపల్లికి చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ తిప్పారపు ప్రశాంత్ వద్ద స్తంభాలపై విద్యుత్ తీగలు లాగే పని చేస్తూ మరణించడం బాధాకరమన్నారు. పొట్ట చేత పట్టుకొని చాలీచాలని జీతం కోసం మహారాష్ట్ర నుంచి ఇక్కడికి వచ్చి పనిచేస్తుండగా విధుల్లో భాగంగా కరెంట్ షాక్ తో చనిపోయిన వలస కార్మికుడికి సదర్ కాంట్రాక్టర్ 20 లక్షలు రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం 50 లక్షలు రూపాయలు మొత్తం 70 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక మంది వలస కార్మికులను తక్కువ వేతనాలతో ఇక్కడకు తీసుకువచ్చి ఎక్కువ శ్రమ దోచుకుంటున్నారని ఆరోపించారు. కానీ వారికి పని భద్రత లేదు ఉద్యోగ భద్రత లేదు వాళ్ళ శ్రమను మాత్రం దోచుకుంటు న్నారని తక్షణమే పూర్తి విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.వలస కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ మండలంలో రైస్ మిల్లులో గాని పత్తి మిల్లులో కానీ ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది వలస కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ ఇన్సూరెన్స్ చేయించాలని ఎలాంటి ప్రమాదం జరిగిన యజమా న్యం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..!

## గణపురం ప్రధాన రహదారి పక్కనే ప్రమాదకర వృక్షం

**తరచూ విరిగిపడుతున్న భారీ కొమ్మలు**
**వార్తలు వచ్చినా పట్టించుకోని అధికారులు**
**ఎప్పుడు ఏ కొమ్మ పడుతుందోనని భయాందోళన**
**వర్షాకాలంలో మరింత పెరిగిన ప్రమాదం**
**రద్దీ రహదారిపై పొంచి ఉన్న ముప్పు**
**ప్రమాదం జరిగే వరకు వేచిచూస్తారా?**
**ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**
**ప్రజల భద్రతపై అధికారుల నిర్లక్ష్యమేంటని ప్రశ్న**
**ఇప్పటికైనా చెట్టును తొలగించాలని వేడుకోలు**



**గణపురం, 26 (పీపుల్స్ డైరీ)** : గణపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ ఎండిన వృక్షం ప్రమాదానికి కేరాఫ్‌గా మారింది. చెట్టు పూర్తిగా ఎండిపోవడంతో దాని భారీ కొమ్మలు బలహీనంగా మారి తరచూ విరిగిపడి రోడ్డుపై పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే ఈ చెట్టు ఉండటంతో ఎప్పుడు ఏ కొమ్మ విరిగిపడి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలోనే ఈ సమస్యపై వార్తలు వెలువడినా అధికారులు స్పందించి చెట్టును తొలగించకపోవడంపై స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోం ది. ప్రధాన రహదారి కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలో ప్రమాదకరంగా మారిన ఎండిన చెట్టు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే పలుమార్లు ఎండిన కొమ్మలు విరిగిపడి రోడ్డుపై పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అదృష్టవశాత్తు ఇప్పటివరకు పెద్ద ప్రమాదం జరగకపోయినా, భారీ కొమ్మలు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు లేదా ప్రజలపై పడితే తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు పేర్కొంటు న్నారు. వర్షాకాలం కావడంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే సమయంలో ఎండిన కొమ్మలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. బలమైన గాలులకు చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై పడితే వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు ప్రాణ నష్టం జరిగే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు. సమస్యను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. ప్రమాదం జరిగే వరకు వేచి చూడటం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులు, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వార్తల రూపంలో కూడా సమస్య వెలుగులోకి వచ్చినా ఇప్పటివరకు చెట్టును తొలగించే చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన చెట్టును తొలగించేందుకు కనీసం స్పందన లేకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగిన తర్వాత అధికారులు స్పందిం చడం కంటే ముందుగానే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ ఎండిన చెట్టును పూర్తిగా తొలగించి భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

## కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబం ధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడు తూ... వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొ నేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




## జైపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసినా డీసీపీ

**మంచిర్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర,బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన ఆయన, స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, జజుచీూ ఆన్‌లైన్ రికార్డులు మరియు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. మత్తు పదార్థాల నిర్మూలన, రహదారి భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులకు మర్యాదపూర్వకంగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ



**చిట్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : మండలంలోని నైన్ పాక గ్రామంలో బాల్ బ్యాడ్మింటన్ అకాడమీలోని క్రీడాకారులకు భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు గూట్ల తిరుపతి బుధవారం టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గూట్ల తిరుపతి మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన శారీరక మానసిక ఉల్లాసం మంచి క్రమశిక్షణ జీవిత నైపుణ్యాలు పరస్పర ఐక్యత సంబంధాలు బలమైన ఆరోగ్యం ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి అన్నారు. క్రీడలు ఆడటం వలన చెడు అలవాట్లకు వ్యసనం కాకుండా మొబైల్ ఫోన్లకు ఆన్లైన్ గేమ్స్ కుఅలవాటు పడకుండా దూరంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడలకు ఎంతో ఆసక్తి ప్రోత్సాహం చూపుతారని చదువుతోపాటు క్రీడలలో రాణించిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగభృతి కల్పిస్తారని క్రీడలలో బాల్ బ్యాడ్మింటన్ కు 2% శాతం కోట కేటాయించారని వారు సూచించారు. చిట్యాల మండలంలోని పలు గ్రామాల నుండి బాల్ బ్యాడ్మింటన్ క్రీడపై ఆసక్తి ఉన్న వారు నైన్‌పాక గ్రామ బాల్ బ్యాడ్మింటన్ అకాడమీలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నైన్ పాక గ్రామ బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకలకు హాజరైన కీర్తి రెడ్డి

**చిట్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామంలో దేశెట్టి రాజేందర్ సంధ్య దంపతుల కుమారుడు విక్షన్ మొదటి పుట్టినరోజు వేడుకలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి విక్షన్‌ను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి అజయ్ నాయకులు బట్ల మొగిలి దేశెట్టి సునీల్ దేశెట్టి రమేష్ పెండ్యాల అనిల్ రాజేందర్ శంకర్ ప్రమోద్ అనిల్, రవి ఉదయ్ కిరణ్ భాస్కర్, కుమార్.రామమోహన్ రావు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఐకి ఘనంగా వీడ్కోలు సన్మానం

**చిట్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : చిట్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో గత రెండేళు గా సీఐగా విధులు నిర్వహించిన దగ్గు మల్లేష్ యాదవ్ బదిలీపై మంగళవారం హైదరాబాద్ మల్టీ జోన్ 1కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల ఎస్సైలు పోచంపల్లి సతీష్ నరేష్ అమూల్య సీఐ మల్లేష్ యాదవ్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా చిట్యాల సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించిన ఆయన సేవలను ఈ సందర్భంగా ఎస్సైలు కొనియాడారు. సిఐ మల్లేష్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు ప్రజలతో మమేకమై పని చేశారని వారు తెలిపారు.




## అంతిమయాత్రలో ఐఎన్‌టియుసి నాయకులు



**గణపురం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : గణపురం మండల కేంద్రానికి చెందిన కేటీపీపీ ఆర్టిజన్ కార్మికుడు అంకం చిరంజీవి అనారోగ్యం తో బుధవారం మృతి చెందగా ఐఎన్టియుసి 327 నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర అధ్యక్షుడు పిన్నింటి మాధవరావు, రీజినల్ అధ్యక్షుడు సముద్రాల రాజు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొచ్చు శంకర్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ నారాదాసు కృష్ణ, పతేమ్ ప్రభాకర్ తదితరులు పాల్గొని చిరంజీవికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మైలారం గుహలకు పర్యాటక హంగులు

**రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు**
**సీసీఎఫ్ బి. ప్రభాకర్ పరిశీలన**
**సహజసిద్ధ అందాలకు ప్రాధాన్యం**
**పర్యాటకులకు మౌలిక వసతుల కల్పన**
**గుహల ప్రత్యేకతలు కాపాడేలా అభివృద్ధి**
**అధికారులతో సీసీఎఫ్ సమీక్ష**
**పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**



**గణపురం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ)** : గణపురం మండలంలోని మైలారం సున్నపు గుహలకు మహర్దశ పట్టనుంది. సహజసిద్ధమైన ప్రత్యేకతలకు నిలయంగా ఉన్న మైలారం గుహలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ బి. ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన మైలారం సున్నపు గుహలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గుహల అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు మంజూరైనట్లు ఈ సంద ర్భంగా వెల్లడించారు. గుహల సహజసిద్ధ నిర్మాణం, ప్రత్యేకతలు, పర్యాటకులను ఆకట్టుకునే అంశాలను సీసీఎఫ్ పరిశీలిం చారు. గుహల ప్రాముఖ్యతను కాపాడుతూ భవిష్యత్‌లో మరింత మంది పర్యాటకులు సందర్శించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించా ల్సిన అవసరంపై అధికారుల తో చర్చించారు. సందర్శకులకు ఇబ్బందులు లేకుండా రాకపోక లు, పరిసరాల అభివృద్ధి, అవసరమైన సౌక ర్యాల కల్పన వంటి అంశాలపై దృష్టి సారిం చాలని సూచించా రు. మైలారం సున్నపు గుహల సహజసిద్ధ స్వరూపానికి ఎలాంటి నష్టం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టా లని బి.ప్రభాకర్ అధికారులకు సూచించారు. పర్యాటకుల సౌకర్యాలతో పాటు గుహల సహజ అందాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మంజూ రైన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అవసం మైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశిం చారు. అభివృద్ధి పూర్తయితే మైలారం గుహలు మండ లంలోనే కాకుండా జిల్లాలోనూ ఆకర్షణీయ పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానికులు ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమం లో భూపాలపల్లి అటవీ అధికారి అప్పలకొండ, చెల్పూర్ అటవీ క్షేత్ర అధికారి చంద్రమౌళి, అటవీ విభాగ అధికారి రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

## స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకల తండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాల లో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకో నుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణ లో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్ల లో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరు పేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్ కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యా సంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువల ను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్ర మంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయ ణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులున్నారు.

# ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్థవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్, కవిరాజ్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం (అస్క్) ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను యూఐడిఎఐ మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు. కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, యూఐడి ఏఐ హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం.భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి.రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె.శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి.సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులున్నారు.

# నాచారం ఆలయంలో మంత్రి తుమ్మల పూజలు

## రాజీవ్ లింక్ కెనాల్ పరిశీలన - చెరువులు నింపేందుకు చర్యలు

**ఏన్కూరు, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం నాచారం శ్రీశ్రీశ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను మంత్రి తుమ్మలకు వివరించారు. అనంతరం రాజీవ్ లింక్ కెనాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలతో చెరువులను నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఏన్కూరు కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి మెంబర్ వడ్డే నాగేశ్వరరావు, తుమ్మల ముఖ్య



అనుచరుడు గుత్తా వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో ఉడతనేని రామారావు, జిల్లా కమిటీ కార్యదర్శి తంబళ్ల సామేలు,ఏఎంసీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్,పార్టీ మాజీ మండల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర



కుమార్, నాయకులు తోట రాధాకృష్ణ,మేడా ధర్మారావు, శోభన్ నాయక్,అజ్మీరా సురేష్, ఒక్కంతుల సాగర్, , నిమ్మల నాగేశ్వరరావు,యంద్రా తి,శ్రీను,పొన్నం హరికృష్ణ, జాస్తి జనార్ధన్, మాదినేని అశోక్,పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "సే నో టు డ్రగ్స్" నినాదంతో బిఎస్ఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం




**ఖమ్మం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువత, విద్యార్థులను చైతన్యపరిచి వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ని కలిసి విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నష్టాలను వివరించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సిపి సునీల్ దత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ సంబంధాలు, వ్యక్తి త్వం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు వివిధ కోచింగ్ సెంటర్స్ లో యువతీ యువకులకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

### "డ్రగ్స్ కాదు... విద్య కావాలి: డ్రగ్స్ కాదు... మంచి భవిష్యత్తు కావాలి"

అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, క్యాంపస్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థి సంఘాలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని బిఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేసింది. "డ్రగ్స్‌కు నో చెప్పండి: విద్యకు, ఆరోగ్యానికి, జీవితానికి అవును ఎస్ అని చెప్పండి" అని బిఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల అజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దల నాగరాజు, జిల్లా మహిళా కన్వీనర్ మరికంటి స్పందన, కో-కన్వీనర్ మడప ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జి. గోపి, సిహెచ్.కిషోర్, కోలా సతీష్ తదితరులున్నారు.



# ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ

**ఖమ్మం, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటి అర్మ్డ్ రిజర్వ్డ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ.. ఏఆర్ఎస్సై గా ఉద్యోగోన్నతి పొందిన కె.ఆదినారాయణ, షేక్ ఖాసీం సాహెబ్, ఏ.రామస్వామి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఉద్యోగోన్నతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొంటూ, నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు పారదర్శకం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**చిట్యాల, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ గ్రామంలోని రైతు వేదికలో చల్లగరిగ జూకల్ గోపాలపురం గ్రామాల్లోని రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అదేవిధంగా చిట్యాల రైతు వేదికలో తిరుమలాపూర్ రామచంద్రాపూర్ ముచ్చినిపర్తి కైలాపూర్ గుంటూరు పల్లి చిట్యాల ఎలేటి రామయ్య పల్లి నవాబుపేట చింతకుంట రామయ్య పల్లి జడల్ పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు నైన్ పాక వరికోల్ పల్లి జడలు పేట బావు సింగ్ పల్లి ఒడితల దూత్ పల్లి లక్ష్మీ పూర్ తండా పాసిగడ్డ తండా కొత్తపేట లబ్ధిదారులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బుధవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే గుంటూరు పల్లి ముచినిపర్తి ఒడితల గ్రామాల్లో మహిళా వివో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలని లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు పారదర్శకంగా అందుతాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామాల సర్పంచులు తాసిల్దార్ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు బేఖాతర్?

## 1/70 చట్ట పరిధిలో భారీ భవన నిర్మాణం..

### ఏ అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయా?

### ఏయే నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చారు?



**మణుగూరు, ఆగస్టు 26 (పీపుల్స్ డైరీ) :** మణుగూరు : 1/70 యాక్ట్ పరిధిలో సుమారు నాలుగు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్న వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత భవన నిర్మాణానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయా? అన్న అంశాలపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. చట్ట పరిధిలోని భూముల్లో నిర్మాణాలకు సంబంధించి నిర్దిష్ట నిబంధనలు, అనుమతులు, భూ వినియోగ పరిమితులు ఉంటాయని తెలిసినా.. వాటిని పక్కనబెట్టి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ తీరుపైనా ప్రశ్నలు వెల్లువెతుతున్నాయి. భవన నిర్మాణానికి సంబంధించి నిర్మాణ అనుమతి, భవన ప్లాన్ ఆమోదం, భూమి వినియోగ అనుమతి, సంబంధిత శాఖల క్లియరెన్సులు ఉన్నాయా? లేదా? అన్న విషయాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా 1/70 చట్ట నిబంధనలకు లోబడి నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారా? అనుమతి లేకుండానే నిర్మాణం కొనసాగుతున్నట్లయితే ఇంత పెద్ద నిర్మాణం అధికారుల దృష్టికి ఎలా రాకుండా పోయిందన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయా? లేక పర్యవేక్షణ లోపమా? అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి . సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించి భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు అధికారుల విచారణలో తేలితే నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన శాఖలు, సంబంధిత అధికారుల పాత్రపైనా విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, 1/70 చట్ట పరిధిలో నాలుగు అంతస్తుల భవన నిర్మాణానికి అసలు ఏ నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చారు? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. సంబంధిత శాఖలు స్పందించి వాస్తవాలను వెల్లడించడంతో పాటు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలను పరిశీలించి ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అధికారుల తనిఖీలోనే అసలు నిజాలు తేలనున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com